1
నవతెలంగాణ
నల్లగొండ
సోమవారం నవంబర్ 04.2024 www.navatelangana.com

## యువత క్రీడల్లో రాణించాలి



నవతెలంగాణ-చింతపల్లి

యువత క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ యువజన నాయకులు చిక్కొండ సాయిరాం అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని కురుమేడు గ్రామానికి చెందిన యువతకు వాలీబాల్ కిట్టును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చదువులోనే కాకుండా, క్రీడల్లో కూడా నైపుణ్యం సాధించాలని అప్పుడే యువత స్వశక్తితో ముందుకెళ్తారన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. చదువుకున్న నిరుద్యోగులు ఖాళీగా ఉండకుండా, యువత మత్తుకు బానిస కాకుండా ఉండాలని వారు అభిప్రాయపడ్డారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటే భవిష్యత్తులో ఎంతో ఉన్నతమైన శిఖరాలకు ఎదుగుతారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్రాన్, ఫయాజ్, జంగయ్య, రమేష్, వంశీ, భాస్కర్, శ్రవణ్, యాదయ్య, ఇర్ఫాన్, ముఖేష్, జేష్వంత్, సురేష్, అనిల్ తదితరులు పల్గొన్నారు.

## 'గ్రామ అభివృద్దే లక్ష్యం'



నవతెలంగాణ-మర్రిగూడ

గ్రామ అభివృద్దే తన లక్ష్యమని మండలంలోని యరగండ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు పులిమామిడి నర్సిరెడ్డి అన్నారు. గ్రామంలో 15 ఏండ్లుగా హనుమాన్ దీక్ష చేపడుతున్న స్వాములు వసతి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని తన గ్రామానికి చెందిన ఏడు దొడ్ల కృష్ణారెడ్డితో కలిసి రూ.లక్షా 35 వేలతో రేకుల షెడ్డును నిర్మించి ఆదివారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని, గ్రామ అభివృద్ధిలో తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, అశోక్ రెడ్డి, ఇబ్రహీం, వనపర్తి యాదయ్య, జమ్ముల వెంకటేష్, మామిడి అంజయ్య, నక్కరగోని మల్లయ్య, సీత వెంకటయ్య, ఎర్రన్న, ముత్యాలు, వెంకటరమణ, పుప్పాల యాదయ్య, శివా, అంజయ్య, పృథ్వీస్‌రెడ్డి, వెంకటయ్య, అంజయ్య, యాదయ్య, శంకర్, స్వామి, శ్రీను, శ్రీశైలం, లింగం, తదితరులు, పాల్గొన్నారు.

# తెలంగాణ సాహితీదశాబ్ది ఉత్సవాలు విజయవంతం

- ఉత్సాహంగా పాల్గొన్న సాహితీవేత్తలు
- యువకవుల కవితాగానంతో మార్మోగిన సభ
- మూడు భాగాలుగా కొనసాగిన సాహిత్య సదస్సు
- కవిత పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం
- సమాజం సమూహం నుండి చీలి ఒంటరితనంలోకి వెళ్లడం ప్రమాదకరం
- కవులు స్తబ్ధత నుండి బయటపడి సరికొత్త సృజనకై ఉపక్రమించాలి
- తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఆనందాచారి





నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాహితీ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ అధ్యక్షతన ఆదివారం జిల్లా కేంద్రంలోని




యూటీఎఫ్ భవనంలో నిర్వహించిన తెలంగాణ సాహిత్య సదస్సు విజయవంతమైంది. సాహితీవేతలు ఈ సాహిత్య సదస్సులో ఉత్సాహంగా పాల్గొన్నారు.కాగా యువ కవుల కవిత గానంతో సభ మార్మోగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఆనందాచారి మాట్లాడుతూ. సమాజం సమూహం నుండి చీలి ఒంటరితనంలోకి వెళ్ళిపోవటం చాలా ప్రమాదకరం.కవులు, రచయితలు స్తబ్ధత నుండి బయటపడి సరికొత్త సృజనకై ఉపక్రమించాలన్నారు. అందుకోసం సమాజాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ప్రముఖ కవి, రచయిత, పరిశోధకులు, సుంకిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ సాహిత్య రంగంలో అభ్యుదయ సాహిత్యం నుంచి ఇప్పటివరకు వచ్చిన సాహితీ సంస్థలు,వాటి దృష్టి కోణాలు,పరిమితులను వివరించారు. ఉదయం ప్రారంభమై ఆరు సెషన్లుగా నడచిన ఈ కార్యక్రమంలో అంశం స్వీయ కవితల్లో వస్తువుపై జీవకవి మునాస్ వెంకట్, స్వీయ కథల్లో సామాజిక జీవన చిత్రలపై ప్రముఖ కథా రచయిత భూతం ముత్యాలు, స్వీయ గీతాల్లో సామాజిక స్పృహ పై ప్రముఖ గాయకుడు అంబటి వెంకన్న ఉపన్యసించారు. అనంతరం ప్రముఖ కవి రచయిత తండు కృష్ణ కౌండిన్య నిర్వహణలో జరిగిన కవి సమ్మేళనంలో కవులందరూ పాల్గొని తమ తమ కవితలను వినిపించారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా తెలంగాణ సాహితీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహ్మద్ సేన, ఆత్మీయ అతిథిగా కవి రచయిత మోత్కూరు శ్రీనివాస్ వ్యవహరించారు. కవి సమ్మేళనంలో పాల్గొన్న కవులను శాలువాలతో సత్కరించారు. సాయంత్రం ముగింపు సభ తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ అధ్యక్షత వహించగా తెలంగాణ సాహితీ రాష్ట్ర కార్యదర్శి కె. ఆనందాచారి తెలంగాణ సాహితి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన కవితల పోటీలలో ఉమ్మడి జిల్లా విద్యార్థులు 147 మంది కవితలను రాశారు.వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ, ఐదు కన్సోలేషన్ బహుమతులు గెలుచుకున్న విజేతలకు జ్ఞాపికలను, ప్రశంసాపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా ప్రముఖ సాహితీ విమర్శకులు డాక్టర్ సాగర్ల సత్తయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతోజు మోహనకృష్ణ, ప్రముఖ బాల సాహిత్య వేత్త కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రముఖ కవి గాయకులు ఏబూసి నరసింహ, వేముల వెంకటేశ్వర్లు, ప్రముఖ కథా రచయిత శీలం భద్రయ్య, ప్రభుత్వ బాలసాహితీవేత్త పుప్పాల కృష్ణమూర్తి, ఉనికి సాహిత్య వేదిక అధ్యక్షులు బండారు శంకర్, సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్, విశ్వబ్రాహ్మణ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు దాసోజు శ్రీనివాసచారి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ నల్లగొండ చాలెంజర్స్ అధ్యక్షులు వనం శ్రీ కిషన్, కార్యదర్శి సూదిరెడ్డి వెంకట్‌రెడ్డి,ట్రెజరర్, కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది యన్.భీమార్జున్‌రెడ్డి, కవులు రచయితలు డాక్టర్ చింతోజు మల్లికార్జున చార్యతుల శ్రీనివాస్, బాసరాజు యాదగిరి, నాగిరెడ్డి అరుణ జ్యోతి పాల్గొనగా సభ సమన్వయ కర్తలుగా పుప్పాల మట్టయ్య, బూర్గు గోపికృష్ణ,గేర నరసింహ, పగిడిపాటి నరసింహ, తరుణోజు భీష్మాచార్య వ్యవహరించారు.

## భవిష్యత్ కమ్యూనిస్టులదే

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



భవిష్యత్ కమ్యూనిస్టులదేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి పట్టణంలో సీపీఐ(ఎం) ఆఫీసులో అమనగంటి పెద్దవెంకన్న 15వ వర్ధంతి సందర్భంగా ఆమనగంటి వెంకన్న చిత్రపటానికి ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డితో కలిసి పూలమాలవేసి జోహార్లు అర్పించారు ఈ సందర్భంగా ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత బూర్జువా పార్టీలకు కాలం చెల్లనుందన్నారు.ప్రపంచం ఎర్రజెండా వైపు చూస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నేటికీ అమలు చేయలేదని, వెంటనే హామీలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలలో వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. సీసీఐ కేంద్రాలలో పత్తిని కొనుగోలు చేయాలని, రైతు భరోసాను వెంటనే ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మణ వెల్లంల ఉదయసముద్రం ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి కాలువలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటీ సభ్యులు కల్లూరి యాదగిరి, జాల యాదమ్మ, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, నరేష్, గోపినాథ్, తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

నవతెలంగాణ-చిట్యాల



రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి విమర్శించారు. చిట్యాల పట్టణ సీపీఐ(ఎం) మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సీబీఐ, ఈడీలను జేబు సంస్థలుగా మార్చి, తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలను ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కూల్చి వేసిందని విమర్శించారు. జీఎస్టీ పేరుతో ప్రజలపై అనేక రకాల పన్నులు వేస్తూ నయా దోపిడీకి తెరలేపిందని తెలిపారు. పదేండ్లలో మోడీపాలనలో దేశానికి, ప్రజలకు జరిగిన మేలు ఏమీలేదని, అందుకే మోడీ, బీజేపీ హవా రోజుకింత తగ్గుతుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అమరజీవి మద్ది లింగయ్యనగర్ పేరుతో జరిగిన ఈ మహాసభల ప్రారంభ సూచకంగా ఏర్పాటు చేసిన పార్టీ జెండాను నాయకులు తుమ్మల వీరారెడ్డి ఆవిష్కరించారు. జిట్ట సరోజ, బొబ్బిలి సుధాకర్‌రెడ్డి అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల పార్టీ కార్యదర్శి అరూరి శ్రీను, మండలనాయకులు కత్తుల లింగస్వామి, మేడి సుగుణమ్మ, ఐతరాజుయాదయ్య, మాదరబోయిన వెంకన్న, పాలమాకుల అర్జున్, జిట్ట స్వామి, ఏళ్ల మారయ్య, చంద్రమౌళి, రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలు అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-క్లాక్‌టవర్



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ(ఎం) నల్గొండ మండలం కమిటీ సమావేశం దొండ కృష్ణారెడ్డి అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవనంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం 6 గ్యారంటీలు ఇచ్చి అమలు చేయడంలో విఫలము చెందుతుందని అన్నారు. ఉచిత బస్సు మినహా ఏ ఒక్క వాగ్దానం పూర్తిస్థాయిలో అమలు చేయని పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. కనీసం రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూలే పరిస్థితి ఉందని, అన్నారెడ్డిగూడెం అప్పాజీపేటలో వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన వాగ్దానాలైనా ప్రతి మహిళకి రూ.2500 ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గాన్ని పూర్తిచేసి నల్గొండ మండలంలో పిల్ల కాల్వల ద్వారా ప్రతి ఎకరానికి నీరందించాలని డిమాండ్ చేశారు. చందనపల్లి గ్రామానికి దగ్గరలా ఏర్పాటుచేసిన చెత్త డంపింగ్‌యార్డును వెంటనే తొలగించాలని కోరారు. ఎన్నికలలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి తొలగిస్తామని వాగ్దానం చేశారని, కానీ నేటికీ అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. తద్వారా ఖాజీరామారం, చందనపల్లి, పానగల్లు, సూరారం గ్రామాల ప్రజలు అనారోగ్యాలకు గురైన పరిస్థితి ఉందన్నారు. కుక్కలు, దోమలతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఐకేపీ కేంద్రాలు ప్రారంభించారు కానీ గింజ ఒడ్లు కొనే పరిస్థితి లేదన్నారు. వెంటనే కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఎండలంలో లింకు రోడ్లను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు దొండ కృష్ణారెడ్డి, కొండ వెంకన్న, పోలే సత్యనారాయణ, లింగస్వామి, కోట్ల అశోక్‌రెడ్డి, బొల్లు రవీందర్, మానుపాటి ఎల్లయ్య, కుడతల భూపాలు, కండే యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2 నుంచి సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



డిసెంబర్ 2, 3, 4 తేదీల్లో మిర్యాలగూడలో సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా మహాసభలను నిర్వహించనున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం తెలిపారు. ఆదివారం గట్టుప్పల మండలకేంద్రంలోని మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడలో డిసెంబర్ 2న భారీ బహిరంగ సభ జరుగుతుందని, ఈ సభకు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు సీతారాములు, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరుకానున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా బీజేపీని నివారించడానికి, మతతత్వాన్ని ముందుకు రాకుండా ఇండియా బ్లాక్ ఏర్పాటు చేసి లౌకిక ప్రజాస్వామ్య విలువలతో కూడిన కూటమిని ఏర్పాటు చేసిందన్నారు. ఈ బీజేపీ సింగిల్‌గా 400 స్థానాలు గెలుస్తామని విర్రవీగిందని ఇవాళ ఇతరుల మీద ఆధారపడి పరిపాలన చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. జరగబోయే ఎన్నికల్లో జార్ఖండ్, మహారాష్ట్రలో కూడా బీజేపీ ఓడిపోవడం ఖాయమన్నారు. ఇక్కడ లౌకిక ఇండియా బ్లాక్ కమిటీ ఇక్కడ గెలుపుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో కూడా రేవంత్ రెడ్డి, ఇండియా బ్లాక్ కమిటీ భాగంలో నైనా ఇక్కడ ప్రజా సమస్యల మీద సీపీఐ(ఎం) నిరంతరం పోరాడుతుందన్నారు. తెలంగాణలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలకు రైతు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా ఎకరాకు రూ.7500 ఇవే కాకుండా ఇచ్చిన వాగ్దానాలు చాలా ఉన్నాయన్నారు. అవి అమలుకు నోచుకోవడంలేదన్నారు. ధరణి సమస్యలు కూడా పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే సంస్కరణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా పాలన అంటే ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కారం చేసే విధంగా పూనుకోవాన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు.గోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్,, అచ్చిని శ్రీనివాస్, బొట్ట శివకుమార్ ,వల్లూరి శ్రీశైలం, టేకుమట్ల కృష్ణ, రావుల నరసింహ, పర్సబోయిన యాదగిరి, కర్నాటి వెంకటేశం, ఖమ్మం రాములమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## నేడే నల్లగొండకు బీసీ కమిషన్ రాక

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

స్థానిక సంస్థలవారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంపై రాష్ట్ర బీసీ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బహిరంగ విచారణలో భాగంగా సోమవారం నల్గొండ జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మెన్ నిరంజన్ అధ్యక్షతన సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మిలు జిల్లాకు రానున్నారని, బీసీ కమిషన్ ఉదయం 9.30 గంటలకు నల్గొండ జిల్లాకేంద్రానికి చేరుకొంటారని పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లాకు సంబంధించిన సామాజిక వర్గాల వారు, ప్రజాప్రతినిధులు, ఆసక్తి ఉన్నవారి నుండి స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాషాపై ప్రజాభిప్రాయాన్ని రాతపూర్వకంగా స్వీకరించడం జరుగుతుందని స్పష్టం చేశారు.సాయంత్రం 4.30 గంటలకు అక్కడే బీసీ కమిషన్ ప్రెస్‌మీట్ ఉంటుందని తెలిపారు.

## సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణం సక్సెస్

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణం సక్సెస్ అయినట్లుగా టూరిజం అధికారులు తెలిపారు. శనివారం 40 మంది ప్రయాణికులతో నాగార్జునసాగర్ నుండి కృష్ణా నది జరాశయంలో శ్రీశైలానికి బయలుదేరిన లాంచీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి సాగర్ కు చేరుకుంది. రెండు సంవత్సరాల తర్వాత ప్రారంభమైన సాగర్ టు శ్రీశైలం లాంచీ ప్రయాణం ఎటువంటి ఆటంకాలు లేకుండా సక్సెస్ అవడంతో టూరిజం అధికారులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. సుమారు 6 గంటల పాటు సాగర్ నుండి శ్రీశైలానికి మరో 6 గంటలు శ్రీశైలం నుండి నాగార్జునసాగర్‌కు జలాశయంలో లాంచీ ప్రయాణం కొంత బోరు అనిపించినా పచ్చని నల్లమల అడవుల మధ్యన కృష్ణమ్మ ఒడిలో అలల మధ్యన తమకెంతో ఆహ్లాదాన్ని, మధురానుభూతిని నింపిందని హైదరాబాద్ మియాపూర్ నుండి వచ్చిన పర్యాటకుల బృందం తెలిపారు. ప్రస్తుతం ప్రయాణికులను సాగర్ నుండి శ్రీశైలానికి లాంచీలో చేరవేసి మరల అక్కడి నుండి సాగర్ కు తీసుకు వస్తున్నామని త్వరలోనే శ్రీశైలంలో పర్యాటకులకు రూములు, దైవదర్శనం లాంటి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలంగాణ టూరిజం అధికారులు తెలిపారు.

## చెకుముకి సైన్స్ సంబురాలతో శాస్త్రీయ దృక్పథం

- డీఎస్పీ రాజశేఖర్ రాజు

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంచడానికి సైన్స్ సంబురాలు దోహదపడతాయని డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. ఆదివారం తన కార్యాలయంలో చెకుముకి సైన్స్ సంబరాల వాల్‌పోస్టర్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కల్గించడానికి, సైన్స్‌లో ప్రావీణ్యతను పెంచటానికి, సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి, శాస్త్రీయ ఆలోచనలు, పరిశీలనాసక్తిని రేకెత్తించడానికి, సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించడానికి, శాస్త్రవేత్తలుగా ఎదడానికి తోడ్పడే విధంగా సైన్స్ సంబురాలు నిర్వహణ తొడ్పడుతుందన్నారు. జనవిజ్ఞాన వేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు కోలా శ్రీనివాస్ మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబురాలు 2024లను విజయవంతం చేయాలన్నారు. చెకుముకి మ్యాగజైన్ చందాదా రులు గా చేరాలని, దీనికొరకు మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోజేవివి సీనియర్ నాయకులు రమణారెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు బక్కా శ్రీనివాసా చారి,మోర్తాల శ్రీనివాస్ రెడ్డి, కృష్ణయ్య రాజశేఖర్ రెడ్డి జిల్లా జేవివి కోశాధికారి ఉస్మాన్ అలీ, సోషల్ మీడియా కన్వీనర్ కంచరకుంట్ల దయాకర్ రెడ్డి,జిల్లా నాయకులు మధు సుధన్,జానకి రాములు తదితరులు పాల్గొన్నారు

## గల్లంతైన శంకర్ శవం లభ్యం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నల్లగొండ మండలం, అప్పాజీపేట గ్రామానికి చెందిన గుండాల శంకర్ (48) శనివారం తన కుటుంబ సభ్యులతో కలసి నేరడ గ్రామానికి శుభకార్యానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం చూడడానికి వెళ్లి నీటిలోకిదిగి కాళ్లు చేతులు కడుక్కునే సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడి కొట్టుకొనిపోయి గల్లంతు అయిన శంకర్ శవమును నార్కట్‌పల్లి సీఐ కె.నాగరాజు ఆధ్వర్యంలో గజ ఈతగాళ్ళను పిలిపించి శనివారం సాయంత్రం 5 గంటల నుండి ఆదివారం ఉదయం 9 గంటల వరకు వెతికించగా సదరు మృతుడు శంకర్ శవం లభ్యం అయినట్లు ఎస్సై క్రాంతికుమార్ తెలిపారు. మృతుని భార్య గుండాల లక్షమమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్




నల్గొండ పట్టణంలోని డీవైఎఫ్ఐ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో స్థానిక డీవైఎఫ్ఐ కార్యాలయం ముందు ఆ సంఘం జెండాను మాజీ రాష్ట ఉపాధ్యక్షులు కోట్ల అశోక్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్ మాట్లాడుతూ 1980లో ఏర్పడినటువంటి డీవైఎఫ్ఐ యువజన సంఘం నిరంతరం విద్య, ఉపాధి కొరకై నిరంతరం పని చేస్తుందని అన్నారు. భగత్‌సింగ్ ఆశయాలతో నవభారత నిర్మాణం కోసం డీవైఎఫ్ఐ నిరంతరం పనిచేస్తుందని ఆ దిశగా యువత కలిసి వచ్చి సమ సమాజ స్థాపన కోసం చేయి చేయి కలపాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించినటువంటి ఇందిరమ్మ కమిటీలను సమన్వయపరిచి ఇలాంటి అవినీతికి తావు లేకుండా ఇందిరమ్మ కమిటీలు పని చేసే విధంగా అధికారులు, నాయకులు చర్య తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు పాలది కార్తీక్, సహాయ కార్యదర్శి కర్లపూడి రాము, సభ్యులు, రఘువరన్, శ్రీనివాస్, కండెం యాదగిరి, రావణ, రవికుమార్, హనుమంత్‌రావు, వెంకటేష్, సురేష్, కిరణ్, శివ, పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం పెద్దవూర మండల చింతపల్లి గ్రామానికి చెందిన మస్కూర్ ఫాతిమా అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. ఆమె పార్థివ దేహానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జటావత్ రవి నాయక్, మండల డీలర్స్ అసోసియేషన్ వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎస్కే అబ్బాస్, నరేందర్, జాన్ రెడ్డి, పర్ష ఇతర నాయకులు పానివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని కేతపల్లి గ్రామానికి చెందిన పల్లేటి మహేష్-యాదమ్మ దంపతులు అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించారు. వారి ముగ్గురు పిల్లల పరిస్థితిని ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ స్ఫూర్తి ఫౌండేషన్ (హైదరాబాద్) స్థాపకులు శ్రీవ్యాల్‌కు వివరించడంతో ఆయన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న పూజ, పదవ తరగతి చదువుతున్న పవన్, ఏడవ తరగతి చదువుతున్న జయంత్ చదువులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనసాగించడానికి, నిత్యవసర సరుకుల కోసం ప్రతి నెల రూ.10 వేల చొప్పున 7 నెలల వరకు ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల సహాయం రూ.10 వేలను ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ పిల్లల బంధువులు దామెర దేవేందర్, సందె తిరుమలయ్య ఆధ్వర్యంలో ఆ చిన్నారులకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు లేని, నిరాదరణకు గురైన పిల్లలు, నిరాదరణకు గురైన వృద్ధులు, దివ్యాంగులు ఎవరైనా ఉంటే తన ఫోన్ నెంబర్ 9182498463 కు సమాచారం అందివ్వాలని, అటువంటి వారికి వీలైన సహాయం అందజేస్తామని మహేష్ తెలిపారు.

## వాటర్ ఫిల్టర్‌ను వెంటనే ప్రారంభించాలి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో రోడ్డు మీద ఉన్న వాటర్ ఫిల్టర్‌ను వెంటనే తిరిగి ప్రారంభించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటికి వెళ్లి సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్ మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ రిపేర్ అయ్యి నెలలు గడిచాయని, రిపేర్ చేసిన తర్వాత కూడా దానికి సాగర్ వాటర్ కనెక్షన్ ఇవ్వకుండా నాలుగు నెలల నుండి పట్టించుకోకపోవడంతో రోడ్డు మీద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే అధికారులు సాగర్ వాటర్ కనెక్షన్ ఇచ్చి వాటర్ ఫిల్టర్ తిరిగి ప్రారంభించాలని కోరారు.దాతల సహకారంతో నిర్వహిస్తున్న వాటర్ ప్లాంట్ నిర్వహించడంలో లోపం ఉందన్నారు. ప్రజలకు తాగునీరు అందించడం కోసం ఏర్పాటుచేసిన వాటర్‌ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అరూరి శ్రీను, గ్రామ కార్యదర్శి పంది నరేష్, శాఖ కార్యదర్శులు నాతి వెంకట్రామయ్య, సురకంటి మోహన్‌రెడ్డి, నాయకులు దేశబోయిన నర్సింహ, సహాయ కార్యదర్శులు ఆడెపు రమేష్,గడ్డం నర్సిరెడ్డి, గ్రామ శాఖ నాయకులు నాతికిరణ్, ఎంపల్ల లచ్చిరెడ్డి,మంకాల లింగయ్య, కూరాకుల బాలు, గోలి సాయికిరణ్ పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్‌లో నల్లగొండ జిల్లాకు ప్రథమ బహుమతి

- అభినందించిన ఆర్సీఓ సంధ్యారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 17 బాలికల కబడ్డీ టోర్నమెంట్‌లో నల్గొండ జిల్లా మొదటి బహుమతి సాధించింది.శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో జరిగిన ఉమ్మడి జిల్లా టోర్నమెంట్‌లో నల్లగొండకు మొదటి బహుమతి దక్కింది.ఉమ్మడి జిల్లా బాలికల జట్టు నుండి ఎంజెపిటి బీసీ గురుకుల విద్యార్థులు సంతోషిని, మల్లీశ్వరిలు పాల్గొన్నారు. కాగా సంతోషిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.ఈ సందర్భంగా విద్యార్థినిని ఆర్సీఓ సంధ్యారెడ్డి, ఏటీపీ సంధ్యారాణి, పీఈటి నాగేంద్ర, ఉపాధ్యాయ బృందం అభినందించింది.

## సీపీఐ(ఎం) మండల కార్యదర్శిగా పోలజు సైదులు



నవతెలంగాణ-మద్దిరాల

సీపీఐ(ఎం) మద్దిరాల మండల కార్యదర్శిగా గోరంట్ల గ్రామానికి చెందిన పోలజు సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నాట్లు జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన పార్టీ మండల మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. మండల కార్యదర్శి తో పాటు పద్నాలుగు మంది మండల కమిటీ సభ్యులను నియమించినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మండల కార్యదర్శి పోలోజు సైదులు మాట్లాడుతూ. మండల కార్యదర్శి బాధ్యతలు అప్పగిస్తూ నన్ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినటువంటి మండల కమిటీ సభ్యులకు సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిలకు జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు చెరుకు ఏకలక్ష్మి కోట గోపి, దండే వెంకట్ రెడ్డి ,, జిల్లా కమిటీ సభ్యులు సత్యం, కందాల శంకర్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్, కెవిపిఎస్ నాయకులు యాదగిరి, కల్లేపల్లి భాస్కర్,లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ మద్దిరాల మండలంలో సిపిఎం పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పార్టీ శాఖ కార్యదర్శులతో కార్యకర్తలతో ప్రజలతో మమేకమై పని చేస్తానని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం తగదు



నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీలలో ఒకటైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాజకీయ జోక్యం తగదని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం ఆయన నేరేడుచర్లలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిందని, కానీ ఇటీవల కాలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీలు వేశారని అందులో పూర్తిగా కాంగ్రెస్ వాళ్లే ఉన్నారని, అంటే త్వరలో నిర్మించబోయే ఇండ్లు కేవలం కాంగ్రెస్ వారికి మాత్రమేనని సూచన ప్రాయంగా ప్రజలకు అర్థమవుతుందని, అదే జరిగితే నిజమైన అర్హులకు ఎంతో అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాజకీయ జోక్యం లేకుండా చేసి ఇండ్లు లేక రోడ్లకు ఇరువైపులా జీవిస్తున్న వారికి ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, రాం సైదులు, పెరుమాళ్ళ సతీష్ కుమార్, షేక్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడిదారీ విధానం పతనం కాక తప్పదు



తిరుమలగిరి

- ఎర్రజెండా రాజ్యం రావడం ఖాయం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి

పెట్టుబడిదారీ విధానం పతనం కాక తప్పదని, దేశ భవిష్యత్తు కమ్యూనిస్టులపై ఆధారపడి ఉందని, రానున్న రోజుల్లో ఎర్ర జెండాకు పూర్వ వైభవం రావడం ఖాయమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగిన సీపీఐ(ఎం) మండల 8వ మహాసభకు మహాసభలకు పార్టీ మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య మిట్టపల్లి లక్ష్మి అధ్యక్ష వహించిన ఈ మహాసభకు ఆయన హాజరై మాట్లాడారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు పెద్దలకు అనుకూలమైనటువంటి నిర్ణయాలు చేస్తూ పేదలను విస్మరిస్తున్నారని వారు విమర్శించారు. దేశంలోని మతోన్మాద శక్తులు బిజెపి దాని అనుబంధ సంఘాలు అధికారంలో ఉండటం వల్ల మైనార్టీ మతాలపై రోజురోజుకు తీవ్రమైన దాడులు పెరుగుతున్నాయని అన్నారు. పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయడంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని అన్నారు. రైతులందరికీ రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని మాటలకే పరిమితమైంది 40 శాతం మంది రైతుల కంటే ఎక్కువ రైతులకు రుణాలు మాఫీ చేయలేదుఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని, గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు తీవ్రమైన అనారోగ్య సమస్యలతో ఇబ్బందులకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టి పట్టినట్లుగా వ్యవహరిస్తుంది ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టణాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు ఈ మహాసభ ప్రారంభ సూచికంగా సిపిఎం పార్టీ పతాకాన్ని సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు మండల్ రెడ్డి సోమిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి మండలంలో ఈ మూడు సంవత్సరాల కాలంలో సీపీఐ(ఎం) నిర్వహించిన ప్రజా పోరాటాలనివేదికను తిరుమలగిరి మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య ప్రవేశపెట్టారు. అంతకుముందు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, మల్లు స్వరాజ్యం, బుద్ధదేవ్ భట్టాచార్య, పెన్నా అనంతరామ శర్మ, పిండి బొందయ్య లకు ఈ మహాసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టి పెళ్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులుపులుసు సత్యం,బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి,మండల కన్వీనర్గుమ్మడపల్లి ఉప్పలయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ యాదగిరి, అర్వపల్లి మండల కార్యదర్శి వజ్జ శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య, కడెం లింగయ్య, మిట్టపల్లి లక్ష్మి, మల్లేష్, వనం సోమయ్య, చిత్తలూరి సోమయ్య, బందెల అబ్రహం, పోతురాజు వెంకటయ్య, కటారి నరసింహ, చారి, బిక్షం, నాగార్జున, సోమయ్య, కలమ్మ పాల్గొన్నారు.

**మేళ్లచెరువు:**



మేళ్లచెరువు

కష్టజీవుల కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం చింతలపాలెం ఉమ్మడి మండల మహాసభ మేళ్లచెరువు మండల కేంద్రంలో టి స్వామి. పి పుల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పాల్గొని మాట్లాడారు. అమెరికన్ సామ్రాజ్యవాద వ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం) అనేక పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. గాజాపై దాడి లౌకిక దేశాలపై అమెరికన్ సామ్రాజ్యవాదం ఉనికిని చాటుకోవడం కోసం కోరుకుంటున్నాని వారి విమర్శించినారు. దేశంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు రైతులు కార్మిక వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామని వారన్నారు. ఢిల్లీలో రైతు పోరాటాలు నల్లచట్టాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రైతు పోరాటాలు నిర్వహించి ఈ దేశ ప్రధాని మెడలు వంచి చట్టాలను వినిగొట్టడంలో రైతాంగం ముందు భాగాన నిలిచినారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయటం ఈ దేశ సంపాదన ఆదాని అంబానీకి దోచిపెడుతున్నారని వారు విమర్శించినారు. రాష్ట్రంలో గత 10 సంవత్సరాలులో కాలంలో టిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించడం జరిగింది. ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ అధికారంలోకి తీసుకువచ్చి ఎన్నికలు అయిపోయి పది నెలలు అవుతున్న ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. సీపీఐ(ఎం) దేశ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్ని ఐక్యపరిచి పోరాటాలు నిర్వహించడంలో సీపీఐ(ఎం) అగ్ర భాగాన నిలిచిందన అన్నారు. పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు ఇవ్వాలని వారు అన్నారు. మండలంలో ప్రభుత్వ భూములు పేదలకు పంచాలని సీపీఐ(ఎం) ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ మండలంలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నది. సిమెంట్ పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ మహాసభల్లో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి, అనంత ప్రకాష్, దుగ్గి బ్రహ్మం, మఠంపల్లి హుజూర్నగర్ మండల కార్యదర్శి పి హుస్సేన్, పి బాలు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శీను, మండల నాయకులు గుండు సైదులు జంగాల పుల్లయ్య, ఎస్ కే జాను మియా, బద్దుల సైదులు, ఎస్.కె మస్తాన్, మరల వెంకటేశ్వర్లు, ఆనందు బోకే నాగేశ్వరరావు ఉన్నారు.

## ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్

ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ట్రాన్స్పోర్ట్ రంగ కార్మికుల ధర్నా కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న సూర్యాపేట కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు . పాలక ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా నూతనంగా తీసుకొచ్చిన చట్టాల వలన కార్మిక వర్గంపై జరిమానాలు శిక్షలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టణ,మండల కేంద్రాలలో ప్రభుత్వమే ఆటో స్టాండ్ లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంజ నాగరాజు, శీతల చందు, రాంబాబు, బాలు, బిక్షపతి, చింతకాయల గోపి, బొమ్మ కంటి వెంకన్న, నాగరాజు, పెండెం సైదులు, మైలారపు రాంబాబు, ఓర్స్ జోసెఫ్, అలవాల సతీష్, కుక్కడపు రవి,షేక్ ఖలీల్, వేముల శ్రీను, లక్కం వెంకటేశ్వర్లు, బొల్లం నాగరాజు, నవీన్, బుల్లెట్ శ్రీను, పాశం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్‌పర్సన్



నవతెలంగాణ-సూర్యాపేట

నందికొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్ రేణుకల కుమారుడు శ్రవణ్ కుమార్-మేఘనల వివాహ మహోత్సవానికి విచ్చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ మహోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, 40వ వార్డు కౌన్సిలర్ తాహెర్ పాషా, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డి ఈ సత్య రావు, ఆర్ ఐ గౌస్, ఇంజనీరింగ్ సెక్షన్ ఎస్ ఎస్ ప్రసాద్, కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయండి



- సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ట్రాన్స్పోర్ట్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 5న కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీల రామ్మూర్తి కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం లారీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసులో సమ్మె కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రాన్స్పోర్టు రంగంలో పనిచేసే కార్మికులకు చనిపోతే ప్రభుత్వపరంగా ఎలాంటి సహాయం అందడం లేదని, కార్మికులకు ఎలాంటి భద్రత లేదని, ప్రమాదంలో చనిపోయిన కార్మికుల కుటుంబాలు వీధిన పడుతున్నాయని అందుకనే ట్రాన్స్పోర్ట్ కార్మికులందరికీ ప్రభుత్వ ప్రమాద బీమా రూ.10 లక్షల ఏర్పాటు చేయాలన్నారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ.12000 ఇవ్వాలని మండల కేంద్రాల్లో ఆటోలకు ప్రభుత్వం అడ్డాలు చూపించాలన్నారు. ట్రాన్స్పోర్ట్ కార్మికులకు పోలీసులు వేధింపులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో లారీ యూనియన్ అధ్యక్షుడు షేక్ కరీముల్లా ముత్యాల భాస్కర్ లారీ యజమానులు కార్మికులు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

నవతెలంగాణ-చిలుకూరు

టీడీపీ సభ్యత్వాన్ని ప్రతి ఒక్కరూ తీసుకోవాలని టీడీపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాబోవు ఐదేండ్లలో తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. గతంలో తమ పార్టీ నుండి వివిధ పార్టీలకు వెళ్ళిన వారు తిరిగి పార్టీలో చేరి సభ్యత్వాన్ని తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతి కార్యకర్తకు అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయన్నారు. గ్రామస్థాయి నుండి మండల నియోజకవర్గం, జిల్లా స్థాయి వరకు పార్టీలో ఉంటూ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ పనిచేస్తున్న కార్యకర్తలను టీడీపీ కంటికి రెప్పలా కాపాడుతుందిన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు కొల్లు నరసయ్య, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డ గురవయ్య, కొండ సోమయ్య, కొల్లు సత్యనారాయణ, గ్రామస్థాయి నాయకులు మరిది శ్రీను , కొండా వెంకన్న, షేక్ మస్తాన్, చిన్నారి, తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతినికేతన్ ఆధ్వర్యంలో శ్రీనుకు సన్మానం

నవతెలంగాణ-నేరేడుచర్ల

హైదరాబాద్ రంజీ టీమ్‌కి సైడ్ ఆర్మ్ త్రోయర్‌గా ఎంపికై డెహ్రాడూన్, రాజస్థాన్‌లలో కోచర్‌గా ఎంపికైన పాలకీడు మండలం కోమటికుంటకు చెందిన నెమలి శ్రీనుకి ఆదివారం నేరేడుచర్లలో క్రాంతినికేతన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు సుంకర క్రాంతి కుమార్ ఘనంగా సన్మానించారు. చిన్నతనం నుంచి క్రికెట్ ఆటపై మక్కువతో అంచెలంచెలుగా ఎదిగే సమయంలో క్రాంతినికేతన్ సంస్థ మరియు ఇతరుల సహకారంతో ఎదుగుతూ ఈ స్థాయికి వచ్చినందుకు అభినందించారు. మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) పాలకీడు మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్, కందిబండ హరిప్రసాద్, డప్పు కళాకారుడు అమరబోయిన సతీష్, కొప్పు రామకృష్ణ, శ్రీను, సతీష్‌లు పాల్గొన్నారు.

## పాల్వాయి రమేశ్ చిత్రపటానికి నివాళులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

అకాల మరణం చెందిన పాల్వాయి రమేష్‌కు నేరేడుచర్ల కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నివాళులు అర్పించారు. నేరేడుచర్లలో కమ్మ సంఘం ఆవిర్భావం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ వెన్నంటే ఉన్న పాల్వాయి రమేష్ అకాల మరణం బాధిస్తుందని, ఆయన లేనిలోటు తీర్చలేనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, మరణానికి మౌనం పాటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నాగెండ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్, నాగండ్ల వెంకటేశ్వరరావు, అల్లుశేఖర్, నిమ్మగడ్డ సుబ్బారావు కుంకు చిన్నయ్య, చెరుకూరిమాలాద్రి, పాతూరి శ్రీనివాసరావు వల్లంశట్ల కిషోర్, మాధవరావు, అరబండి. కిరణ్ కుమార్, నారాయణ, యారవ సురేష్, రవి, రోశయ్య సుబ్బారావు, కిషోర్, బాలకృష్ణ, అల్లు నాగభూషణం, ప్రదీప్తి, తిరుపతమ్మ, పూర్ణ, మనీ, సుజాత, సుబ్బమ్మ, కామేశ్వరి, మంగమ్మ, రత్నమ్మ పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ సీడ్స్‌డీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం స్థానిక క్యూ హోటల్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పోతు భాస్కర్, ఉప్పల ఆనంద్, అధ్యక్షులుగా మొరిశెట్టి యోగి, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాకొళ్ళ పు రామకృష్ణ, కోశాధికారిగా ఉప్పల రమేష్ తో పాటు మిగతా సభ్యులను ఎన్నుకున్నారు. 2024-26 వరకు 2 సంవత్సరములకు గాను కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఫర్టి లైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్లు పబ్బా ప్రకాష్ మిరియాల రామమూర్తి ఉప్పల ప్రవీణ్, ఉప్పల శ్రవణ్ కుమార్ ఉప్పల రవి, బద్దం వెంకటరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాడుగుల రుక్మాధర్, మంచి కంటి రామమూర్తి, కర్నాటి నారాయణరావు,మిర్యాల నాగరాజు తదితర డీలర్లు పాల్గొన్నారు.

## ఆత్మకూర్‌ఎస్ ఎస్సైగా శ్రీకాంత్‌గౌడ్

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

ఆత్మకూర్(ఎస్) మండల ఎస్సైగా శ్రీకాంత్ గౌడ్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల వరకు ఎస్సైగా పనిచేసిన వై. సైదులు గౌడ్ వీఆర్ కు బదిలీ కావడంతో సిసిఎస్‌లో పనిచేసిన శ్రీకాంత్ గౌడ్ ఆత్మకూరు బదిలీపై వచ్చారు. కాగా స్థానిక సిబ్బంది శ్రీకాంత్ గౌడ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల రక్షణకు కృషి చేస్తానని అన్నారు.

# కోదాడటౌన్ పోలీస్ స్టేషన్ ముందు ఉద్రిక్తత

- డీసీఎంలో తరలిస్తున్న కోడెదూడలను పట్టుకున్న పోలీసులు
- ఆందోళనకు దిగిన యజమానులు
- మీడియేటర్ అరెస్టు.. కొనసాగుతున్న విచారణ



నవతెలంగాణ-కోదాడరూరల్

కోడెదూడలను తరలిస్తున్న డీసీఎంను పోలీసులు పట్టుకోవడంతో ఆదివారం యజమానులు టౌన్ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం డీసీఎంలో 25 కోడెదూడలను తరలిస్తున్నారు. వాటిలో 20 కోడెదూడలకు మాత్రమే రాదారి కట్టారు. మిగిలిన ఐదు వాటికి కట్టకపోవడంతో పోలీసులు వాహనాన్ని టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించారు. దీంతో వాటి యజమానులు అక్రమంగా తీసుకొని పోవడం లేదు అని స్టేషన్ ముందు ఆందోళన చేశారు. వాటిని పశువుల సంతలో కొన్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్ వందమందికిపైగా జనాలు రావడంతో పోలీసులకు వాటి కోడెదూడల యజమానులకు వాగ్వాదం చోటుచేసుకుంది. టౌన్ సీఐ రాము ఆధ్వర్యంలో వాటిని గోశాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. దీంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాహనాన్ని పోకుండా అడ్డుకున్నారు. టౌన్ సీఐ రాము తన సిబ్బందితో అక్కడ ఉన్న వారిని చదరగొట్టి వాహనాన్ని హైదరాబాదులోని గోశాలకు తరలించారు. అనంతరం పెద్ద ఎత్తున మహిళలు టౌన్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పోలీస్ స్టేషన్లోకి రావడానికి ప్రయత్నించారు. పోలీసులు కోర్టుకు వెళ్లి తెల్చుకోవాల్సిందిగా తెలిపారు. మహిళలు పోలీసులకు దండాలు పెడుతూ ప్రాధేయపడ్డారు. కోర్టుకు వెళ్లక తప్పదని తేల్చి చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగి అక్కడ నుండి వెళ్లిపోయారు.

**అసలు విషయం ఏమిటంటే..**

పట్టణంలో గత నెలలో రాత్రి సమయంలో పోలీసుల వాహనంలో గస్తీ కాస్తూ అదే సమయంలో కొందరు పశువులను తరలిస్తుండగా వాహనాన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దానిని మధ్యవర్తులతో బేరసారాలాడి లక్ష రూపాయల వరకు వసూళ్లకు పాల్పడినట్లు సమాచారం. దాంట్లో రూ.30 వేలు మధ్యవర్తికి ఆన్లైన్లో చెల్లించినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తుంది. ఈ విషయం సామాజిక మాధ్యమాల ద్వారా జిల్లా ఎస్పీకి చేరడంతో దీనిపై స్పెషల్ టీం ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు సమాచారం. దీంతో స్పెషల్ టీం ఆ మధ్యవర్తిని శనివారం రాత్రి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు పలువురు తెలుపుతున్నారు. విచారణలో నిజమని తేలితే పలువురు పోలీసులపై వేటుపడే అవకాశం ఉంది అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ కారణంగా పోలీసులు పశువులను తరలిస్తున్న వాహనాలను పట్టుకుని గోశాలకు తరలించినట్లు తెలుస్తోందని పట్టణ వాసులు పేర్కొంటున్నారు.

## పొట్ల రామనర్సయ్య ఆశయాలను కొనసాగిద్దాం

- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య



నవతెలంగాణ-తిరుమలగిరి

పొట్ల రామనర్సయ్య ఆశయాలను కొనసాగిద్దామని, ఆయన స్ఫూర్తితో భారతదేశంలో విప్లవం విజయవంతం కోసం పోరాడాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పిలుపునిచ్చారు. సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నవంబర్ 1నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి అమరుడు కామ్రేడ్ పొట్ల రామ నరసయ్య స్తూపనిర్మాణ కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ఈ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన 48వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి, చీకటి పాలన కొనసాగిస్తున్న రోజులలో నరహంతక వెంగళరావు హయాంలో కామ్రేడ్ పొట్ల రామనరసయ్య ను హైదరాబాద్ లోని మార్కెట్ దగ్గర అరెస్టు చేసి, నాటి వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకా పాకాల చెరువు దగ్గర చిలకలగుట్ట అడవుల్లో కాల్చి చంపారని అన్నారు. ఆయన మరణించిన ఆయన ఆశయాలు శాశ్వతంగా ప్రజల గుండెల్లో నిలిచాయి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోకినేపల్లి వేంకటేశ్వర రావు, గడ్డం సదానందం, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్, సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య,సీపీఐ జిల్లా నాయకులు ఎల్లంలా యాదగిరి, ఎంసిపీఐ(యు) నియోజక వర్గ అధ్యక్షులు రమేష్, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,పేర్ల నాగయ్య, సీఐటియు నాయకులు కొమ్ము సోమయ్య,పార్టీ డివిజన్ నాయకులు కందుకూరి కొండయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ,ఉపాధ్యక్షులు సూరం రేణుక, సహాయ కార్యదర్శి సంతోషి మాత,పిడమర్తి లింగయ్య, సయ్యద్, చిత్తలూరి లింగయ్య మామిడి సుధాకర్ పాల్గొన్నారు.

## బీసీల రాజ్యాధికారం కోసం ఉద్యమిస్తాం

- డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్



నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్రములో 50శాతం నుండి 60శాతం ఉన్న బీసీలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అన్యాయానికి గురవుతున్నారని, బీసీల రాజ్యాధికారం కోసం ఉద్యమిస్తామని డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడలో జరుగుతున్న బిసి గర్జన సభకు వెయ్యిమందితో భారీర్యాలీగా తరలి వెళుతూ స్థానిక మహాత్మా జ్యోతి రావు పూలె విగ్రహం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో బిసిల రిజర్వేషన్ లను 33శాతం నుండి 23శాతం కు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎబిసిసి నాయకులు రాహుల్ గాంధీ హామి ఇచ్చిన కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బిసిలకు జనాభా ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్ లు పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాలలో ఇడబ్ల్యు ఎస్ కోటాను రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన జీవో 29 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డెబ్బై సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో బిసిలు అనేక రంగాలలో దగా పడినారని అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం అనేకమంది బిసి నాయకులు ప్రాణ త్యాగం చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని బిసిల రాజ్యాధికార సాధన కోసం బిసి సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని చెప్పారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రములో బిసిలకు రాజ్యాధికారం సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, మీర్ అక్బర్, మాజి సర్పంచ్ మల్లయ్య, ముక్కాల సుమన్, లింగస్వామి, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య, కరుణాకర్, పగిళ్ల శరత్, శోభన్ గౌడ్, శ్రీకాంత్, లింగాల సైదులు, దోసకాయల ఫణి నాయుడు, బొమ్మగాని సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లులను చెల్లించాలి

- సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు చూడి లింగారెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

పెండింగులో ఉన్న సర్పంచుల బిల్లులను వెంటనే చెల్లించాలని సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు చోటి లింగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం గ్రామాల అభివృద్ధి దేశ అభివృద్ధి అనే లక్ష్యంతో సర్పంచులు ఎన్నో అప్పులు చేసి గ్రామాలను సమగ్ర అభివృద్ధి చేశారని అట్టి పెండింగ్ బిల్లలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు. నేడు హైదరాబాదులోని బంజారాహిల్స్ నగర్ లోని పెద్దమ్మ తల్లి గుడి వద్ద రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే పోరుబాట కార్యక్రమానికి అధిక సంఖ్యలో మాజీ సర్పంచులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌కు అభినందనలు

- మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు



నవతెలంగాణ-కోదాడరూరల్

జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌గా వంగవీటి రామారావు ఎన్నిక కావడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ అధ్యక్షతన మండల పార్టీ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సన్మాన అభినందన సభ లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థకు నూతనంగా చైర్మన్‌గా నియామకమైన వంగవీటి రామారావును ఘనంగా అభినందించి మాట్లాడారు. రామారావు భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ పదవికి ఎంపిక చేసిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్తవరపు పాండురంగారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, ఈర్ల సీతారామ రెడ్డి, రేపూరి వెంకటాచారి, పిఎసిఎస్ చైర్మన్ నంబూరి సూర్యం, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ మల్లెల రాణి, నాగిరెడ్డి, అంబేద్కర్, పూర్ణ, కుక్కడప్పు నాగరాజు, సైదులు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌డేను సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్ఇ ఫ్రాంక్లిన్



నవతెలంగాణ-సూర్యాపేట

విద్యుత్ వినియోగదారులు గ్రీవెన్స్‌డేను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఇ ఫ్రాంక్లిన్ అన్నారు. ఆదివారం స్థానిక జమ్మిగడ్డలోని పిరమిడ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవ సమావేశంలో ఆయన మాట్లాడారు. వినియోగదారుల నుంచి విద్యుత్ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించి, ప్రతినెల మొదటి సోమవారం ఉదయం 10 గంటల నుంచి విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సూర్యాపేట జిల్లా సూపరింటెంట్ ఇంజనీరింగ్ ఆపరేషన్ సర్కిల్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే ఉంటుందని వివరించారు. విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి సమస్యలు ఉన్న గ్రీవెన్స్ డే లో అప్లికేషన్ చేసుకోవచ్చుని అన్నారు. విద్యుత్ కార్యాలయంలో వినియోగదారులు ఎప్పుడైనా వచ్చి సిఎస్సి సెంటర్లో కంప్లీట్ ఇయ్యవచ్చని తెలిపారు. ఇది జిల్లా వ్యాప్తంగా 23 మండలాల ప్రజలు కస్టమర్ సర్వీస్ సెంటర్లను వినియోగించు కోవాలని కోరారు. విద్యుత్ శాఖ విద్యుత్ వినియోగదారుల కోసం అనునిత్యం పనిచేస్తుందని ఇలాంటి అవకాశాలను ఉపయోగించుకొని సేవలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఏ ఓ, ఎం. సత్యనారాయణ, డి ఈ శ్రీనివాసులు, ఏ డి ఈ శ్రీనివాస్, ఏ ఏ ఓ. లింగయ్య, సి ఎస్ సి సభ్యులు మల్లేష్ గౌడ్, నసీర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
యాదాద్రి భువనగిరి
సోమవారం | నవంబర్ 04, 2024 | www.navatelangana.com

## ఐకేపీ కొనుగోలుకేంద్రాల పరిశీలన

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**

భువనగిరి మండలంలోని గౌస్‌నగర్, ఎర్రంబెల్లి, చందుపట్ల, చీమల కొండూరు గ్రామాలలో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను భువనగిరి తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి పరిశీలించారు.ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు.ధాన్యంలో తేమ శాతాన్ని వ్యవసాయ విస్తరణ అధికారితో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలకు నాణ్యమైన ధాన్యాలు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.ఆయన వెంట ఏఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, చందుపట్ల బ్యాంక్ సీఈఓ దంతూరి నరసింహ, ఏఈఓ అనిల్, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.



## పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం**



సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సర్పంచుల ఫోరం నాయకులు మైల యాదవరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం మండల కేంద్రంలో సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సర్పంచుల పోరుబాట పెద్దమ్మగుడి నుండి జరుగుతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కట్టెల భిక్షపతి,జక్కర్తి పాపయ్య, దోనూరు సుశీల శేఖర్ రెడ్డి, కొండ పద్మ శ్రీనివాస్, కత్తుల సురేష్ కుమార్, మన్నే పుష్పలతచిత్ర సేనరెడ్డి, జొన్నియి కోడే అలివేలు లక్ష్మణ్, దోటి మంజుల సైదులు, కరంతోతుసాలమ్మ, పానుగోతు పాండురంగనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రాంత ప్రక్షాళనపై చర్యలేవీ?

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

**నవతెలంగాణ-బీబీనగర్**



యాదాద్రి భువనగిరి జిల్లాలో మేజర్ మండలాల్లో ప్రవహిస్తున్న మూసీనది ప్రక్షాళనకు, కాలుష్య నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకున్నారో, ఎన్ని నిధులు కేటాయించారో బహిరంగంగా తెలియజేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలోని షాదీఖాన ఆవరణలో బీబీనగర్ మండల ఎనిమిదవ మహాసభను మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మూసీసుందరీకరణ ప్రక్షాళన గురించి మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రాంతం గురించి ఇప్పటివరకు ఒక్క మాట కూడా చెప్పలేదన్నారు.మత్స్య సంపద ఇతర పంటలన్నీ కూడా విషమంగా మారుతున్నాయని ఆవేదన చెందారు.ఈ ప్రాంత ప్రజలంతా అనేక రకాలైన అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు, గత పాలకులు మూసీప్రక్షాళన చేపడతామని మాటలు చెప్పారు తప్ప ఆచరణలో మాత్రం అమలు చేయలేదని విమర్శించారు.ఇప్పటికైనా ఈ ప్రభుత్వం జిల్లాలో మూసీ ప్రాంతంలో ఎస్టీపీలు ఏర్పాటు చేయాలని,వ్యర్థాలను మూసీలో కలవకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.మూసీప్రాంత గ్రామాలలో ఆరోగ్య సమస్యలపై ఇంటింటా సర్వేలు చేపట్టాలని, మూసీ ప్రాంతాన్ని స్పెషల్ జోన్ గా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మూసీ జలాలకు ప్రత్యామ్నాయంగా గోదావరి జిల్లాలు అందించాలంటే బస్వాపురం రిజర్వాయర్ పనులకు నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలు ఈ ప్రాంతానికి అందించాలని కోరారు. బీబీనగర్ పారిశ్రామిక ప్రాంతం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని ఒక దిక్కు పరిశ్రమల కాలుష్యం మరోవైపు పౌల్ట్రీ పరిశ్రమల విష కాలుష్యం, మూసీ కాలుష్యం వీటితో ఈ ప్రాంత ప్రజల జీవన పరిస్థితులు దెబ్బతింటున్నాయని తెలిపారు. వీటి నివారణ కోసం ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యంత కీలకంగా ఉన్న ఈ ప్రాంత ప్రజల జీవితాలను ఆరోగ్యాలను కాపాడే ఎయిమ్స్ హాస్పిటల్‌ను అన్ని విధాలుగా అన్ని రకాలుగా వైద్యం అందించాలంటే సరైన నిధులు కేటాయించాలని కోరారు.వివిధరకాల వైద్యం అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రానున్న కాలంలో ఎర్రజెండా నాయకత్వంలో పేదల ఇండ్లస్థలాల కోసం, ఇండ్ల కోసం, రేషన్ కార్డుల కోసం, పెన్షన్ కోసం, స్థానిక పరిశ్రమలలో స్థానికుల ఉద్యోగుల కోసం, ఉద్యమాలు నిర్వహిస్తామని ఆ ఉద్యమాలలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాసభ ప్రారంభానికి ముందుగా సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రేసు రామచంద్రారెడ్డి ఆవిష్కరించగా సీపీఐ(ఎం) అఖిలభారత కార్యదర్శితో పాటు ఈ మధ్యకాలంలో అమరులైన వారందరికీ సీపీఐ(ఎం) నాయకులు సంతాపం ప్రకటించారు. ఈ మహాసభలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నర్సింహ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు చింతలసుబ్బారెడ్డి, కొలన్ దేవేందర్‌రెడ్డి, బాలబోయిన జంగయ్య, పొట్ట యాదమ్మ, ఈశ్వర్, నాయకులు ఓబుల్‌దాస్ సతీష్, మాదారంశివకుమార్, మేకల బాబు, చిన్న మల్లేష్, మందకిరణ్, ఓవల్‌దాస్ శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.



## 8న గుట్టకు సీఎం రేవంత్‌రెడ్డి రాక

● పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు చేయనున్న సీఎం

**నవతెలంగాణ-యాదగిరిగుట్ట**

సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డి ఈనెల 8వ తేదీన యాదగిరిగుట్టకు రానున్నారు.అదేరోజు ఆయన జన్మదినం ఉన్న సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి రాక సందర్భంగా హెలీప్యాడ్ స్థలాన్ని కలెక్టర్ హనుమంతరావుతో కలిసి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం పరిశీలించారు.రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత రెండోసారి యాదగిరిగుట్టకు రానునందున ఆయనకు ఘనస్వాగతం పలకనున్నట్లు ప్రభుత్వ విప్ తెలిపారు.

## కులగణన తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

**నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్**

కులగణన చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సహస్ర ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ ఆదివారంలో ప్రకటనలో తెలిపారు. కులగణన చేసి బీసీలకు పెద్దపీట వేయాలని సూచించారు.బీసీల రాజకీయవాటా 42శాతం వచ్చే పంచాయతీ ఎన్నికలలో అమలు చేయాలని కోరారు.ఇప్పటివరకు అనగదొక్కబడిన బీసీలు ఇంకా అలానే ఉంటే ఉవ్వెత్తున ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.బీసీలు రాజకీయాలలో ముందడుగు వేసి రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని సూచించారు.



## ఆర్థికసాయం అందజేత

**నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్**

పంతంగి గ్రామానికి చెందిన ఆనగంటి శివాజీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు.ఆదివారం ఆ విషయం తెలుసుకున్న 2009-2010 10వ తరగతి మిత్రులు రూ.14,000 ఆర్థికసాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బర్రె నరేందర్,గుడ్డేటి జ్యోతిబాస్,ఊదరి శేఖర్,బోయ రాజేష్,బర్రె సాయి,బోయ భాష,బోయ సైదులు, పల్లె నరేష్, అంతటి జగన్,అంతటి కార్తిక్, కడగంచి మహేష్,వెలిజాల కార్తిక్,రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## 9న సదరు సమ్మేళనఉత్సవాలు

**నవతెలంగాణ-భువనగిరి**

భువనగిరి పట్టణంలోని స్థానిక వినాయక చౌరస్తాలోని సభా స్థలాన్ని ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీకృష్ణ యాదవ సంఘం జిల్లా అధ్యక్షులుఅధ్యక్షులు పుట్ట వీరేశం యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 9న నిర్వహించే సదర్ పండుగను జిల్లావ్యాప్తంగా యాదవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజకీయ నాయకులు హాజరవుతారని తెలిపారు ఈ కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు స్థానిక సాయిబాబా గుడి నుండి వినాయక చౌరస్తా వరకు భారీ ప్రదర్శనతో ర్యాలీ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బెల్లి చంద్రశేఖర్‌యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సిరబోయిన వెంకటేష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిలర్ ఒడిచర్ల కృష్ణయాదవ్, ఊదరి సతీష్ యాదవ్, గుండెబోయిన సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల బాలనర్సింహాయాదవ్, జిల్లా కోఆర్డినేటర్‌అవిశెట్టి రమేష్‌యాదవ్,భువనగిరి టౌన్ అధ్యక్షులు మర్రి పాండుయాదవ్, టౌన్ పట్టణ కార్యదర్శి అవిశెట్టి పాండుయాదవ్, భువనగిరి టౌన్ యూత్ విభాగం అధ్యక్షులు కదారి ప్రవీణ్, పర్వతం రంజిత్‌యాదవ్, యూత్ అధ్యక్షులు రేగల రమేష్‌యాదవ్,పట్టణ కోశాధికారి గొర్ల మల్లేష్‌యాదవ్, దండబోయిన సత్యనారాయణయాదవ్, తుమ్మేటి హరినాథ్ యాదవ్, తుమ్మేటి మహేష్‌యాదవ్ పాల్గొన్నారు.



## మండల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర మంత్రికి వినతి

**నవతెలంగాణ-రామన్నపేట**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాస గృహంలో కలుసుకొని ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ టికెట్‌ను భువనగిరి పార్లమెంటు కన్వీనర్ బందారపు లింగస్వామి కి ఇవ్వాలని కోరానన్నారు.అనంతరం శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బందారం లింగస్వామి, కో కన్వీనర్ కొంత శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

● కలెక్టర్ ఎం.హనుమంతరావు

**నవతెలంగాణ-రామన్నపేట**

రైతులు పండించిన ధాన్యం యొక్క చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ ఎం.హనుమంతరావు తెలిపారు.ఆదివారం మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో ఉన్న వడ్ల మార్కెట్‌ను ఆయన సందర్శించారు.వడ్ల రాశులను పరిశీలించి, రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులన్ని గుర్తించామన్నారు.ఎవరికీ ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తామన్నారు. నిబంధనల మేరకు తేమశాతం వచ్చేంతవరకు రైతులు అన్ని రకాల రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు ఆయన వెంట తహసీల్దార్ లాల్‌బహదూర్, మండల వ్యవసాయఅధికారి ఎండి ఆలీ ఖాన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శోభ, రాజేష్, ఏపీఎం రాంప్రసాద్, ఏఈఓలు వెంకన్న, శ్రీను, స్వప్న, కిరణ్, రైతులు, ఇతర సిబ్బంది ఉన్నారు.





## యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

● డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్

**నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్**

తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలో ప్రియాంక గాంధీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో యూత్ డిక్లరేషన్‌లోని అంశాలను అమలు చేసిన పరిస్థితి కనిపించడం లేదని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు.ఆదివారం స్థానిక సుందరయ్య భవనంలో డీవైఎఫ్ఐ మండల మహాసభలో, మహాసభల కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.రాష్ట్రంలోని నిరుద్యోగులంతా ఎన్నో ఆశలతోటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకురావడంలో సర్వ ప్రయత్నాలు చేశామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో ప్రియాంక గాంధీని ముఖ్య అతిథిగా పిలిచి యూత్ డిక్లరేషన్ పేరుతో 5 అంశాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు.వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో యూత్ డిక్లరేషన్ లోని అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో నవంబర్ 10, 11వ తేదీలలో వలిగొండ పట్టణ కేంద్రంలోని శివశక్తి ఫంక్షన్‌హాల్‌లో డీవైఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలలో భవిష్యత్తు యువజన ఉద్యమాలకు శ్రీకారం చుట్టడం కోసం పాలక ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాలు రూపకల్పన చేస్తామని వారు తెలిపారు.వీరితో పాటు మాజీ డివైఎఫ్ఐ నాయకులు ఏదునూరి మల్లేష్, పల్లెర్ల అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దయ్యాల మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, నాయకులు కుసుమ మధు, గడ్డం కనకరాజు, పల్లెర్ల వినోద్, చందుపట్ల భిక్షపతి, జానసురేష్, మూడుగుళ్లశేఖర్, గడ్డం చాణిక్య పాల్గొన్నారు.

## సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే మహా ప్రజాపోరాటమే



● పర్యావరణ పరిరక్షణ వేదిక హెచ్చరిక

**నవతెలంగాణ-రామన్నపేట**

ప్రజాభిప్రాయానికి భిన్నంగా ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే అఖిలపక్షం, పర్యావరణ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో మహా పోరాటం తప్పదని పర్యావరణ పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ జల్లెలపెంటయ్య, కోకన్వీనర్ ఎండి రేహాన్ తెల్చి చెప్పారు. ఆదివారం మండల కేంద్రంలో పర్యావరణ పరిరక్షణ వేదిక కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ చేసి పది రోజులు గడుస్తున్నా ప్రజలు పరిశ్రమ ఏర్పాటు చేయొద్దని పూర్తిగా వ్యతిరేకంగా తమ అభిప్రాయాన్ని తెలిపిన ప్రభుత్వ అధికారుల నుండి ఎలాంటి ప్రకటన చేయకపోవడం విచారకరమన్నారు.వెంటనే ఉపసంహరణ చేసుకున్నట్టు ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గ్రామాలలో దశలవారీగా పోరాటాలు ఉధృతం చేయాలనిపిలుపునిచ్చారు. దశల వారీగా నిర్వహించి ఉద్యమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఐక్యంగా కాలుష్య సిమెంట్ పరిశ్రమను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరు నర్సింహ, సీపీఐ(ం) నాయకులు, సంఘం నాయకులు కందుల హనుమంతు, కాంగ్రెస్ నాయకులు ఎండి నాసర్, టీడీపీ నాయకులు ఎండి ఫజల్ బేగ్, డీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు గూనిరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డీవైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం

**నవతెలంగాణ-వలిగొండ రూరల్**

అమరవీరుల త్యాగాల తోవలో 43వసంతాలు పూర్తి చేసుకున్న డీవైఎఫ్ఐ అనేక యువజన ఉద్యమాలు నిర్వహిస్తుందని జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, మండలకార్యదర్శి ద్యానబోయిన యాదగిరి అన్నారు.ఆదివారం మండలపరిధిలోని పులిగిల్ల గ్రామంలో సంఘం అవిర్భావ దినోత్సవం సందర్భంగా భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలేశారు. అనంతరం జెండావిష్కరణ చేశారు.సంఘం జిల్లా మహాసభలు ఈనెల 10,11 తేదీలలో వలిగొండ మండల కేంద్రంలోని శివశక్తి ఫంక్షన్‌హాల్‌లో జరుగుతాయన్నారు. మహాసభల్లో జిల్లాలో మరిన్ని యువజన ఉద్యమాల నిర్మించడం కోసం భవిష్యత్ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్ష కార్యదర్శులు వరికుప్పలసతీష్,వడ్డెమాన్‌మధు, నాయకులు వేములజైపాల్, మారబోయినప్రశాంత్,ముత్యాలు,బుగ్గవినోద్,ఈర్ల ప్రవీణ్, వేములనాగరాజు, బుగ్గ ఉదయ్,మాజీ నాయకులు వాకిటి వెంకట్‌రెడ్డి,వేముల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించాలి

● సమస్యలు పరిష్కరించకుంటే గ్రీవెన్స్ రెడ్రెసెల్ ఫోరంకు వెళ్తాం

● వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేశ్

**నవతెలంగాణ-భువనగిరి**

విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కరించాలని, లేనిచో విద్యుత్ గ్రీవెన్స్ రెడ్రెసెల్‌ఫోరంలో పిర్యాదు చేస్తామని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేశ్ అన్నారు. ఆదివారం భువనగిరి జిల్లాకేంద్రంలోని డివిజనల్ ఇంజనీర్ ఆఫ్ ఎలక్ట్రికల్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ తాను స్థానికంగా అందుబాటులో లేని కారణంగా పలు విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆన్‌లైన్ ద్వారా డీఈకి వినతిపత్రం అందజేశామన్నారు. భువనగిరి డీఈ కార్యాలయంలో ఫ్యూజ్ ఆఫ్ కాల్ రిజిష్టర్‌ను, సంబంధిత అధికారి ఫోన్ నెంబర్‌నూ వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. వినియోగదారుల సేవా కేంద్రంలో సేవల వివరాలు, గృహ అవసరాలకు, కమర్షియల్ అవసరాలకు మీటర్ల డీడీ అమౌంట్, డీడీ ఎవరి పేరుమీద తీయాలనే వివరాలను పొందుపర్చాలని కోరారు.రూరల్ ఏఈ, పట్టణ ఏఈ కార్యాలయాలు, డీఈ కార్యాలయం పేర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొందరు విద్యుత్ అధికారులు విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదన్నారు, సమయపాలన పాటించడం లేదని ఆయన ఆరోపించారు. విద్యుత్ కార్యాలయాల్లో బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కొందరు విద్యుత్ అధికారులు, ప్రైవేట్ వ్యక్తులతో విద్యుత్ సేవలు అందిస్తున్నారని, ఒకవేళ ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు. ఇటీవల కొందరు విద్యుత్ అధికారులు, బినామీ పేర్లతో కాంట్రాక్టర్‌గా చెలామణి అవుతూ, విధులు పట్ల నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలపై మీడియాలో వార్తలు వస్తున్నాయని వాటిపై సమగ్ర విచారణ జరిపి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలి

● రైతులు అధైర్యపడొద్దు

● కలెక్టర్ హనుమంతరావు

**నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి**



మార్కెట్‌లో పోసిన ధాన్యాన్ని చివరి గింజ వరకు .కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ హనుమంతరావు.అన్నారు జిల్లా యంత్రాంగం అన్ని మండలాల్లో పర్యటించి ధాన్యం కొనుగోలుకేంద్రాలను పరిశీలిస్తూ అందులో భాగంగానే.ఆదివారం పోచంపల్లి ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు.రైతులు పండించిన పంటను మార్కెట్‌లో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు రైతులు ధాన్యంప్రైవేటు వ్యక్తులకు అమ్ముకొని నష్టపోవద్దని రైతులను కోరారు.మార్కెట్‌లో 190 దాన్యపురాసులు ఉంటే అందులో 12 రాశులు మాత్రమే తేమ శాతం ఉన్నాయన్నారు రైతులు ధాన్యపు రాశులను ఆరబెట్టి తాలు,మట్టి లేకుండా నాణ్యమైన ధాన్యం తేమశాతం ఉండేటట్లు ధాన్యాన్ని ఆరబెట్టాలని సూచించారు ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే 48 గంటల్లోపే రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా 51 రైస్ మిల్లులను అలాట్‌మెంట్ చేశామన్నారు. నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల అంచనా సుమారు రెండున్నర నుండి మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రావచ్చని తెలిపారు. గన్నీ బ్యాగుల కొరత ట్రాన్స్‌పోర్టు కొరత లేకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్త తీసుకున్నట్లు తెలిపారు.రైస్ మిల్లర్స్ ధాన్యాన్ని.వెంటనే దిగుమతి చేసుకుంటారని తెలిపారు.ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం వర్షాలు పడడం రైతులు ఇబ్బంది పడుతున్నారని రైతు రామచంద్రారెడ్డి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాడు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ యాదిరెడ్డి, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి

**నవతెలంగాణ-ఆలేరుటౌన్**

వినియోగదారుల సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తున్నట్లు మండల విద్యుత్ అధికారి, ఏఈ వెంకటేష్ తెలిపారు. ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం విద్యుత్ కార్యాలయం వద్ద ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని ఆలేరు సబ్ డివిజన్ పరిధిలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు, తమ సమస్యలను నేరుగా విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఉద్యోగుల దృష్టికి తీసుకు వచ్చి, సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.విద్యుత్ వినియోగంలో పొదుపును పాటించాలని చెప్పారు. లూస్ లైన్, ఓవర్ లోడ్ సమస్య డీటీఆర్, విద్యుత్ బిల్లుల సమస్యలు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఫిర్యాదులు అందాయని చెప్పారు.సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు, రాజపేట ,యాదగిరిగుట్ట, మోట కొండూరు ఏఈలు వెంకటేష్, వినోద్‌కుమార్, సురేందర్‌నాయుడు, చంద్రశేఖర్, విద్యుత్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | నవంబర్ 04, 2024 | www.navatelangana.com



## కాంగ్రెస్ చిన్నకొండూర్ గ్రామప్రధాన కార్యదర్శిగా టీ.బాలరాజు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



కాంగ్రెస్ చిన్నకొండూర్ నూతన కమిటీనీ ఆదివారం ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా బక్క కిషన్ ప్రధాన కార్యదర్శిగా తీగుళ్ల బాలరాజు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా తీగుళ్ల బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ తనను గుర్తించి గ్రామ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నాయకత్వంలో గ్రామంలో కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.ఉపాధ్యక్షులుగా డొప్ప అంజయ్య ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ సర్పంచులు చింతపల్లి వెంకటరెడ్డి,బక్క శ్రీనాథ్, ఉపసర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య,వార్డుసభ్యులు గడ్డం సత్తి, దోర్నాల శ్రీనివాస్,గండని నరసింహ,తీగుళ్ల శ్రీను, బాలకృష్ణ,నర్సింహ,మల్లేశం, స్వామి, అమీర్,గణేష్,సాయి,శివ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డికి ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీఎం ఎనుముల రేవంత్‌రెడ్డిని, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్‌రెడ్డి శనివారం రాత్రి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఇరువుర్ని శాలువాతో ఘనంగా సన్మానించారు. నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై చర్చించారు. మూసీనది శుద్ధికరణ, ప్రాజెక్టుపై ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవడం పట్ల అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఆసిఫ్‌నగర్ కాల్వను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామం గుండా ప్రవహిస్తున్న నిజాం కాలంలో నిర్మించిన నాటి ఆసిఫ్‌నగర్ కాల్వను కలెక్టర్ ఎం.హనుమంతరావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలు నాయకులు, రైతులు మూసీమురికితో ఇబ్బంది పడుతున్నామని, నిజా కాలంలో రిజర్వాయర్ గా ఉన్న ఈ పెద్ద చెరువు నేడు పూటిక పేర్కొనపోయి కుచించుకుపోయిందని, నీటి నిలువ సామర్థ్యం కూడా తగ్గిందని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం మూసి పునర్జీవనం కోసం, ప్రక్షాళన కోసం నిర్ణయం తీసుకొని ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్, గ్రామపంచాయతీ సెక్రెటరీ రసూల్, గర్దాసు రాఘవులు, మిరియాల వెంకన్న, మంటి మల్లేష్, మేకల నరేష్, పలుగుల మల్లేష్, పగడాల బిక్షపతి, రాదరపు మహేష్, పుట్టల నరేష్, బట్టు విజయ్, రుద్రాల విక్కీ, గర్దాసు వేణు, పబ్బు మంచెందర్, గేరా సాయి బాలరాజు, కేస సాయి తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల సమస్యలను పరిష్కరించిన వారికే మా మద్దతు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

గురుకుల సిబ్బంది సమస్యలు పరిష్కరించిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థికే మా మద్దతు ఉంటుందని టీజీపీఎ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రౌతు అజయ్‌కుమార్ ప్రకటించారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని చైతన్య కళాశాలలో ఆదివారం జరిగిన టీజీపీఎ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటీవల పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.గురుకుల ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వారికి పారిటి స్కేల్స్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కళాశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్స్ అందరికీ గ్రేడ్ వన్‌గా ప్రమోషన్ ఇవ్వాలని పేర్కొన్నారు. టీఎస్పీఎస్సీ ద్వారా ఎంపికైన ప్రిన్సిపాల్‌కు గెజిటెడ్ హోదా కల్పించాలని కోరారు.ఇతర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల ఎన్నికల విధుల్లో మృతి చెందిన నరసింహ కుటంబానికి రూ.1.90లక్షల చెక్కును పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి నల్గొండ గురుకుల టీజీపీఎ నాయకులు వేణు అధ్యక్షత వహించగా టీజీపీఎ వర్కింగ్ ప్రెసిడెంట్ పైళ్ల ప్రకాష్‌రెడ్డి, టీజీపీఎ మైనార్టీ విభాగం అధ్యక్షులు నిమ్మల జితేందర్, ప్రధాన కార్యదర్శి రంగు స్వప్న, నల్గొండ జిల్లా కన్వీనర్ విష్ణుమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గన్నేబోయిన భిక్షపతి, కార్యదర్శి గంద్ర శ్రీకాంత్, అధికార ప్రతినిధి తనుగుల శ్రీనివాస్,అడ్వయిజర్ తిరుపతి, అసోసియేట్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, టీజీపీఎ సోషల్ వెల్ఫేర్ విభాగం అధ్యక్షులు రవి, తదితరులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని అదే రోజు కొనుగోలు చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తేమ శాతం 17కు మించకుండా కొనుగోలుకేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని అదేరోజు కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శనివారం రాత్రి కురిసిన వర్షం వల్ల నల్గొండ జిల్లా కనగల్ మండలం పానుగోడు ధాన్యం కొనుగోలుకేంద్రంలో ధాన్యం తడిసిందని తెలియగా ఆదివారం ఆమె పానుగోడు ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సరైన తేమశాతంతో కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని అదే రోజే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని, ఒకవేళ ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా జాప్యం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాల్లో కాకుండా, ఎత్తు ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లయితే కొనుగోలు కేంద్రంలోకి వర్షానికి నీరు రాకుండా ఉంటుందని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ప్రతిరోజు తేమశాతాన్ని నమోదు చేయాలని, రిజిస్టర్‌లను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో లారీలు సరిగా ఏర్పాటు చేయనట్లయితే కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు, కేంద్రం నిర్వాహకులు, తదితరులు ఉన్నారు.

## వైద్యం వికటించి బాలుడు మృతి !

నవతెలంగాణ-కోదాదరూరల్

వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కందిబండ గ్రామానికి చెందిన గోపి తన కుటుంబంతో కలిసి పట్టణ పరిధిలోని లక్ష్మీపురం కాలనీలో గత మూడు సంవత్సరాలుగా కిరాయికి ఉంటున్నాడు. అతని కుమారుడు ప్రిన్స్(3) అక్టోబర్ 30న బూంది తినడంతో అస్వస్థతకు గురైనాడు. దీంతో దగ్గరలో ఉన్న ఓ ఆర్‌ఎంపి వద్ద వైద్యం చేయించారు. ఇంజక్షన్ చేస్తున్న క్రమంలో బాలుడికి ఫిడ్స్ రావడంతో గోపిని హుటాహుటిన పట్టణంలోని ప్రయివేట్ వైద్యశాలకు తరలించి వైద్యం చేయిం చారు. పరిస్థితి విషమి ంచడంతో ఖమ్మంలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు హైదరాబాద్ తీసుకువెళ్లాలని సూచించడంతో హైదరాబాదులోని ప్రవేట్ ఆస్పత్రికి తరలించి వైద్యం చేస్తున్న క్రమంలో పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. సదరు ఆర్‌ఎంపీపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# 6న ఇంటింటి సమగ్ర సర్వే ప్రారంభం

- 15 రోజుల్లో పూర్తి చేయాలి
- జిల్లాలో 1938 ఎన్యుమరేటర్ల నియామకం
- కలెక్టర్ హనుమంతురావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈనెల ఆరో తేదీ నుంచి ఇంటింట సమగ్ర సర్వే ప్రారంభమవుతుందని, 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలన్నారు.ఆదివారం ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు.

**1938 మంది ఎన్యూమరేటర్ల నియామకం..**

యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,47,354 ఇళ్లని సమగ్ర సర్వే చేసేందుకు 1938 మంది ఎన్యూమరేటర్లను నియమించారు. ఈ సర్వేలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లతో పాల్గొని ప్రతి ఇంటిని సర్వే చేస్తారు. సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్ అంటిస్తారు.



**75 అంశాలపై వివరాల సేకరణ**

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా జిల్లాలోని జిల్లాలో 2,47,354 ఇళ్ల సర్వే లో 75 అంశాలపై ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు వివరాలు సేకరిస్తారు. ముఖ్యంగా ప్రధాన ప్రశ్నలు ఉప ప్రశ్నలు అన్నీ కలిపి 75 అంశాలపై ఎక్కడ పొరపాటు లేకుండా సర్వే చేస్తారు. సర్వే చేసిన వివరాలని మండల స్థాయిలో ఆన్లైన్ చేసి ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందిన వారు లబ్ధి పొందని వారి వివరాలను తెలుస్తారు.

**కీలకంగా మారిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే....**

ప్రభుత్వం నుంచి అర్హులకు ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలు అందాలంటే ఈ సర్వే కీలకంగా మారనుంది. 2011 సంవత్సరంలో జనగణన జరగగా, 2014 సంవత్సరంలో సమగ్ర కుటుంబ సర్వే జరుగగా , మళ్లీ సుమారు పది సంవత్సరాలు తర్వాత ఈ సర్వే నిర్వహిస్తుండటం ప్రభుత్వం ఎక్కడ ఇలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటుంది.

**మొదటగా ఇండ్లను గుర్తించడం...**

జిల్లాలో ఇండ్లను 6, 7,8 వ తేదీల్లో గుర్తించి, ఆతర్వాత 9 వ తేదీ నుంచి ఎన్యూమరేటర్లు క్షేత్ర స్థాయికి వెళ్లి సర్వే మొదలుపెడతారు. జన గణన సమయాన చేసినట్లుగా 150 ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్(ఈబీ)గా తీసుకుంటున్నాం. ఒక్కొక్కరు రోజుకు పది ఇళ్ల చొప్పున పదిహేను రోజుల్లో 150 ఇళ్ల సర్వే పూర్తి చేయాలనారు. జనాభా పెరిగినందున ఎన్యూమరేషన్ బ్లాక్‌లోనే 250 ఇళ్లు ఉంటే మొదటి 150 ఇళ్లకు ఒకరు, మిగతా 100 ఇళ్లకు ఇంకో ఎన్యూమరేటర్‌ను నియమించి దీనిని 100/ఏ, 100/బీగా గుర్తించనున్నారు.

**కుటుంబానికి అరగంట.....**

ప్రశ్నావళిలో 75 ప్రశ్నలు ఉండడంతో ఒక్కో ఇంట్లో సేకరించడానికి పైలెట్ ప్రాజెక్టులో అరగంట సమయం పట్టిందని, అందుకే రోజుకు పది ఇళ్ల చొప్పున 15 రోజుల్లో ఎన్యూమరేటర్ సర్వే పూర్తిచేయాలని, సర్వే చేసిన ప్రతీ ఇంటికి స్టిక్కర్ వేస్తారు. ఎన్యూమరేటర్లకు స్టేషనరీతో కూడిన బ్యాగ్ ఇస్తున్నారు.

**1249 ప్రాథమిక పాఠశాలల టీచర్లు....**

సర్వేకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల 1249 మందిని తీసుకోగా , మొత్తంగా ఎన్యూ మరేటర్లలో వీరు 50 శాతం ఉంటారు. ఒక పూట పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనం అనంతరం సర్వేలో పాల్గొనాలి, అంగన్‌వాడీ టీచర్లు , సీఆర్పీలు, వీఓఏలు, పంచాయతీ కార్యదర్శులు ఇతర శాఖల సిబ్బంది ఉంటారు. వీరంతా రెగ్యులర్ ఉద్యోగులనే తీసుకున్నారు. 2011 జన గణన ప్రకారం జిల్లాలో 1746 ఎన్యూమరేషన్ బ్లాక్‌లు ఉన్నాయి. ప్రస్తుత జనాభా ప్రకారం 1800 బ్లాక్‌లు వచ్చాయి.

**అభివృద్ధికి ఈ లెక్కలే ఆధారం...**

ప్రస్తుతం చేస్తున్న సర్వే కేవలం జనాభా లెక్కల కోసమే కాదు. ఎవరు ఎక్కడ ఉన్నారు..ఎక్కడ వెనుకబడిపోయారు అనేది తేలితే ఎక్కడ అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వానికి స్పష్టత వస్తుంది. అభివృద్ధి పనులే కాక పథకాల అమలు ఈ లెక్కలతో సాధ్యమవుతుంది.ఈ సర్వే సమాచార సేకరణ మాత్రమే తప్ప పథకాలేవీ రద్దు కావని ప్రజలు గుర్తించాలి. చాలామందికి సరైన ఆధారాలు లేక ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నారు. ఇప్పుడు సర్వేతో ఇది సులభమవుతుంది. సర్వే చేసే ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే సమాచారం ఇచ్చి ప్రజలు అన్ని పత్రాలు అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్పిస్తాం. తద్వారా నిర్దేశిత సమయంలో సర్వే పూర్తవుతుందనారు.

**ఏ రోజుకారోజు ఆన్‌లైన్...**

సర్వే విరాలను ఏ రోజుకారోజు మండలాల వారీగా ప్రణాళిక అధికారుల పర్యవేక్షణలో పది మంది ఆపరేటర్లతో ఆన్‌లైన్ చేయిస్తాం. మొత్తంగా 20రోజుల్లో డేటా ఎంట్రీ పూర్తవుతుందని, ఆతర్వాత సమగ్ర వివరాలను ప్రభుత్వానికి పంపిస్తామని, ఈ సర్వే ద్వారా జిల్లాలో ఇళ్లు, జనాభా.. ఇతర వివరాలు అన్నీ వివరాలు తెలుస్తాయి..

**పదిమందికి ఒక సూపర్‌వైజర్...**

పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్‌వైజర్ చొప్పున 194 మందిని కేటాయించారు. జిల్లా లోని 17 మండలాలకు ప్రతి మండలానికి ఎంపీడీఓను నోడల్ అధికారిగా, ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించారు. వాటితో పాటుగా జిల్లాలోని 6 మున్సిపాలిటీ లకు మున్సిపల్ కమిషనర్లను నోడల్ అధికారిగా నియమించారు.

**సమగ్ర కుటుంబ సర్వే ప్రకట్బందీగా నిర్వహించాలి**
**కలెక్టర్ హనుమంతురావు**

సమగ్ర కుటుంబ సర్వేలో ఎలాంటి పొరబాట్లు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని, 75 అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి , సర్వే ఫామ్‌ను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సర్వే 15 రోజుల్లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం.

# సీపీఐ(ఎం)కు పూర్వ వైభవం తేవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-మద్దిరాల





మండలంలో సీపీఐ(ఎం)కి పూర్వవైభవం తేవాలని, అందుకోసం ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్‌ఎం గార్డెన్స్‌లో సీపీఐ(ఎం) మండల ద్వితీయ మహాసభ మద్దెల కోటయ్య పాల్వాయి కవిత అధ్యక్షతన జరిగింది. మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ సీనియర్ నాయకులు దీకొండ ఉపేందర్ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ మహాసభకు హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ పేద మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందని అన్నారు కులాల మతాల పేరుతో ప్రజల మధ్య వైశాల్యాలు సృష్టిస్తూ పాలన కొనసాగిస్తున్న మతోన్మాద బిజెపి పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరూ గ్యా రంటీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని అన్నారు. రైతులకు రుణమాఫీ రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కోసం ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాల్లో నేటికీ ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడం సరికాదన్నారు. అకస్మాత్తుగా కురుస్తున్న వర్షాల మూలంగా చేతికి వచ్చిన పంట తడిసి ముద్దయి రైతులకు తీరని నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ధాన్యం కొనుగోలులో జాప్యం చేయకుండా మిల్లులు అలాట్మెంట్ చేసి కొనుగోలను ప్రారంభించాలని అన్నారు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని పార్టీ కోసం పనిచేసిన అమరవీరుల స్ఫూర్తితో రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ మండలంలో ఎర్రజెండాకు పూర్వం తేవడానికి పార్టీ సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, బూర శ్రీను, మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్, మండల నాయకులు పోలోజు సైదులు, బద్దం మల్లారెడ్డి, దీకొండ రంగయ్య, కన్నె వీరన్న, ఆకుల మల్లయ్య, పాతూరి మల్లారెడ్డి, శిదిరాల నారాయణ, కొంపెల్లి నాగయ్య, పాలకుంట్ల ఎల్లయ్య శివరాత్రి మల్లయ్య, బొబ్బిలి వీరయ్య, గుడికందుల బ్రహ్మాచారి, వెంపటి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదకరంగా ఆర్‌ఓబీపై గుంత

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి జిల్లా కేంద్రం నుంచి హనుమపురం వెళ్లే ప్రధాన రహదారి ఆర్‌ఓబీ బిడ్జిపై గుంతలు పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.భువనగిరి నుంచి సిద్ధిపేట హైవే వెళ్లడానికి ఈ మార్గాన్ని హెవీ వాహనాలు ఉపయోగించుకుంటాయి. నేషనల్ ఫార్మేట్ కి సంబంధించిన భారీ వాహనాలు ఈ మార్గం గుండా పండించడంతో రోడ్డు మార్గం గుంతలుగా మారి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. రాత్రి సమయంలో ప్రయాణికులు భయపడుతున్నారు. రైల్వే ఓవర్ బిడ్జి (ఆర్‌ఓబి) పై పడిన గుంతలను కూర్చాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

**మా దృష్టికి రాలేదు... నేషనల్ హైవే డిఈ అన్నయ్య...**

భువనగిరి నుంచి హనుమాపురం వెళ్లే ప్రధాన రహదారి ఆర్‌ఓబి పై పడిన గుంత విషయం ఆ దృష్టికి రాలేదు. ప్యాచ్ వర్క్‌ల గురించి ప్రతిపాదనకు పంపాం.నిధులు మంజూరైన వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపడ్తాం.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే మా లక్ష్యం



- ట్రాన్స్‌కో ఏడీఈ కె.శ్రీకాంత్

నవతెలంగాణ-రామన్నపేట

విద్యుత్‌ను జాగ్రత్తగా వాడుకోవడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించుకోవచ్చునని స్థానిక ట్రాన్స్‌కో ఏడీఈ కె.శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలన్నిటిని పరిష్కరించి వినియోగదాలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా మా ఉద్యోగులు సిబ్బంది పనిచేస్తున్నారని, దానికి విద్యుత్ వినియోగదారులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.రైతులు తమ బావుల వద్ద విద్యుత్ వ్యవసాయ పంపుసెట్ల వినియోగ సామర్థ్యం పెంపుకోసం ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన పంపు సెట్లు, కెపాసిటర్లు వాడాలని సూచించారు. విద్యుత్ పొదుపుగా వాడుకుంటూ భద్రతా చర్యలు పాటించి విద్యుత్ ప్రమాదం జరగకుండా చూసుకోవాలని తెలిపారు. తెలంగాణ రాష్ట ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహజ్యోతి కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో స్థానిక ఏఈ కోటేశ్వరరావు, ఏఓ డి.మోతీరాం, సబ్ ఇంజనీర్లు నిఖిత, బాలగోని మత్య గిరి, లైన్‌ఇన్‌స్పెక్టర్లు గంగుల సోమేశ్వర్‌రెడ్డి, మామిళ్లపల్లి నటరాజ్, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

రైతాంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దోనూరు నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం మండలకేంద్రంలోని అమరవీరుల స్మారకభవనంలో దోడ యాదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఆపార్టీ మండల మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈనెల 7న మండల కేంద్రంలోని రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే 8వ మండల మహాసభను విజయవంతం చేయాలని కోరారు.రైతాంగం ఎదుర్కొంటున్న భూసమస్యలతో పాటు రుణమాఫీ,కొత్త రుణాలు, వరి పత్తి ధాన్యం కొనుగోలు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు.సీపీఐ(ఎం) కార్మికులను కష్టజీవులను ఏ పనిచేసి దేశవ్యాప్తంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్నారు.దేశంలోని మతోన్మాద బీజేపీ దేశభక్తి ముసుగులో ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ కంపెనీలకు కారు చౌకగా అమ్మేస్తుందన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు 420 హామీలతో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మండలానికి సాగు, తాగు నీరు సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీనివాసచారి,సీనియర్ నాయకులు సుర్కంటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నర్సిరెడ్డి,పిట్ట రాములు,రాచకొండ కృష్ణ, ఉప్పలపల్లి బాలకృష్ణ,జనగాల నరసింహ,శివశట్టి లాల్లయ్య,కే.భిక్షం తదితరులు పాల్గొన్నారు.



# 5న ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్

నవతెలంగాణ-భువనగిరి

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఈ నెల 5వ తేదీన ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలో ధర్నాకు సంబంధించిన గోడపత్రికలను ముఖ్య నాయకులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ. 12వేలు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నేటికీ 11నెలలు కావస్తున్నా నేటికీ ఇచ్చిన హామీను అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఆలోచన చేసి ప్రతి నెల ఆటో డ్రైవర్ల కుటుంబాలకు నెలకు 10 వేలు ఇచ్చి ఆదుకోవాలని, రవాణా రంగా కార్మిక కోసం సంక్షేమ ఏర్పాటు చేయాలని, 2019 మోటార్ వాహన చట్టాన్ని రద్దు చేయాలని, యాక్సిడెంట్ బీమా రూ.10 లక్షలు చెల్లించాలన్నారు. ఆటోలకు రాష్ట్ర ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించాలని, 50 ఏండ్లు పైబడిన డ్రైవర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్ (రాజా) ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్ ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు, నాయకులు భూపాల్ రెడ్డి, సింగిరెడ్డి సుధా మోహన్‌రెడ్డి, లక్ష్మణ్, శేఖర, శ్రీహరి, వంశీ, జావీద్, మఖ్బుల్, సాయి, వినయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.







నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
సోమవారం | నవంబర్ 04, 2024 | www.navatelangana.com



## చౌటుప్పల్‌లో సదర్ ఉత్సవాలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శనివారం రాత్రి యాదవుల ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. రామ్ నగర్ కాలనీలో పాక చిరంజీవియాదవ్, సంజీవయాదవ్‌ల ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలను చేపట్టారు. దున్నపోతుల ఆట అందరిని అలరించింది. మున్సిపల్ కేంద్రం నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.రామ్‌నగర్ కాలనీ నుండి శాంతినగర్ మీదుగా చిన్నకొండూరు రోడ్డు వరకు సదర్ ర్యాలీ అర్థరాత్రి వరకు కొనసాగింది.



పోలీసుల బందోబస్తుతో సదర్ కార్యక్రమాన్ని నిర్వాహకులు విజయవంతంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎస్ఐ యాదగిరిగౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మొగుదాల రమేశ్‌గౌడ్, కంచరకుంట్ల రామ్‌రెడ్డి, యాదవసంఘం నాయకులు శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

## గుట్టలో కార్తీక భక్తుల రద్దీ

- యాదాద్రి సన్నిధిలో ప్రముఖులు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



కార్తీకమాసంతో పాటు ఆదివారం సెలవుదినం కావడంతో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకునేందుకు వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.ఉదయం నుండే దర్శనాల కోసం భక్తులు పోటెత్తడంతో క్యూ లైన్లు నిండిపోయాయి.ధర్మ దర్శనానికి సుమారు 4 గంటల సమయం పట్టింది.శీఘ్రదర్శనానికి గంట రెండు గంటల సమయం పట్టింది.కార్తీకమాసం సందర్భంగా భక్తులు ప్రత్యేక దీపాలు వెలిగించారు.కార్తీకమాసంలో సత్యనారాయణ వ్రతాలు ఎక్కువ జరుగుతాయి.అందులో భాగంగా ఆదివారం ఒక్కరోజే 681 వ్రతాలు జరిగాయి.ఆన్లైన్ ద్వారా మరో 42 నిర్వహించారు.శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి,రిటైర్డ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి దర్శించుకున్నారు.వారికి ఆలయఅధికారులు స్వాగతం పలుకగా అర్చకుల ఆశీర్వచనం అనంతరం స్వామివారి ప్రసాదాలను ఈవో ఏ భాస్కరరావు అందజేశారు.

# పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-దేవరకొండ



ప్రపంచ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గుతున్నా.. భారతదేశంలో ధరలు యథావిధిగా కొనసాగుతున్నాయని వెంటనే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ దేవరకొండ మండల కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డీజిల్ పెట్రోల్ ధరలు క్రమేపీ పడిపోతున్నా భారతదేశంలో మాత్రం వాటి ధరల్ని తగ్గించడం లేదని యథావిధిగా కొనసాగించడం మూలంగా ప్రజలపై ఆర్థికభారం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం వల్ల వాటితో తయారవుతున్న నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి కొనలేని పరిస్థితుల్లో పేదలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో... మతోన్మాద రాజకీయాలతో పాటు కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థల్ని చౌక ధరకు దారా దత్తం చేసి ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగుల్ని వీధిన పడేసే పద్ధతుల్లో కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం ఊడిగం చేస్తుందని విమర్శించారు. బ్యాంకింగ్, ఎల్ఐసీ , రైల్వే, విమానాయన రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయటానికి ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేస్తుందని, వెంటనే ప్రయివేటు విధానాలను విడనాడి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో రాష్ట్రం ఏర్పడిందని కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు లేవు నీళ్లు లేవు నియామకాలు లేవు ప్రజల్ని మోసం చేసిన కేసీఆర్‌ను ప్రజలంతా ఓడించారన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రైతుబంధు, రుణమాఫీ, రైతు బీమా లాంటి పథకాలను అమలు చేయకపోవడం మూలంగా ప్రజల్లో, రైతుల్లో తీవ్రమైన వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) ప్రజల్ని సమీకరించి పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య, మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య, మండల నాయకులు బిజిలి లింగయ్య ,బొడిగ వెంకటేశం, ఎండి రహీం, నల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే ...

- ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



మారుతున్న జీవనశైలి వల్ల వస్తున్న అనారోగ్యంపై అవగాహన కల్పించుకుని మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ఆక్యు ప్రెజర్ ఆక్యుపంచర్ వైద్య విధానంపై అవగాహన కల్పించుకొని ముందుకెళ్లాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐకేపీ సెర్ప్ ఉద్యోగులు, ఆనందోబ్రహ్మ యోగమండలి ఆధ్వర్యంలో ఆక్యుప్రెజర్, ఆక్యుపంచర్ వైద్య విధానంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఆక్యుపంచర్ సైన్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆఫ్ భారత్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అలవాల రవి వివిధనొప్పులు, సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య సేవలు నిర్వహించారు. అక్కడికక్కడే ఆ సమస్యను నివారించారు. వ్యాధుల పట్ల అవగాహన కల్పించి ప్రతి వ్యక్తి ఒక వైద్యుడు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చౌగోని రజిత శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్ గాజుల సుకన్య ఆనందోబ్రహ్మ యోగమండలి ప్రధాన యోగ గురూజీ మిర్యాల చలమరాజు, గ్రామీణ అభివృద్ధి సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏపూరి నర్సయ్య, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పూజర్ల శంభయ్య, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, యోగా గురూజీ రామలింగం, సెర్ప్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను నిజం చేయడమే ధ్యేయం

- కాలనీని పరిశీలించిన మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్ టౌన్



రాష్ట్రంలో నిరుపేదల సొంతింటి కల నిజం చేయడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి హుజూర్‌నగర్ పట్టణ పరిధిలో నిర్మాణం జరుగుతున్న మోడల్ కాలనీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మోడల్ కాలనీ నివాసాలు, నిర్మాణాల పురోగతిని మంత్రులకు వివరించారు. స్థానిక నాయకులు పలువురు రాష్ట్ర మంత్రులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ గల్లి అర్చన రవి, వైస్ చైర్మెన్ కోతి సంపత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

- విద్యుత్‌శాఖ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస సుధీర్ కుమార్

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ఉద్యోగులు పని చేస్తున్నారని మిర్యాలగూడ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస సుధీర్ కుమార్ తెలిపారు. ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా స్థానిక డివిజన్ కార్యాలయంలో సమస్యల పరిష్కార వేదికలో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించేందుకు గ్రీవెన్స్ రెడ్రెస్సల్ ఫోరంకు సంప్రదించాలని, అంబుడ్స్‌మెన్ ద్వారా కూడ సత్వర సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉందని ఆయన అన్నారు. దిగువ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాకుంటే తన స్థాయిలో పరిష్కరిస్తాన్నారు. వినియోగదారులు విద్యుత్తు పొదుపు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ సామాగ్రిని బట్టి విద్యుత్ వినియోగం ఉంటుందని నాణ్యమైన విద్యుత్ పరికరాలు వినియోగించాలని కోరారు. పరిష్కార వేదికకు సుమారు 5 ఫిర్యాదులు రాగా సంబంధిత ఎఇఇలకు అందజేసి సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. వేదికలో మురళి, రాజు, చారీల ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తామని విద్యుత్ డిఇ పేర్కొన్నారు. వేదికలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కోడిరెక్క విజయ్ కుమార్, టూ టౌన్ ఏఈ రవీందర్ రెడ్డి, రూరల్ ఎఇ అమర్ సింగ్, దామరచర్ల ఎఇ హబీబ్, త్రిపురారం, అడవిదేవులపల్లి, వేములపల్లి ఎఇలు బాలునాయక్, శ్రీనునాయక్, నాగరాజు, ఎఎట శ్రీనివాసరావు, జెఎఓ తోట వెంకటేశ్వర్లు, విజయ్, వెంకటేశం, ఉపేందర్, సబ్ ఇంజనీర్లు కృష్ణారెడ్డి, సీతారామారావు, నవీన్, లైన్ ఇన్స్పెక్టర్లు నరేందర్ రెడ్డి, యతిరాజు, రాంచంద్రనాయక్, రాజేశ్వర్ రావులు పాల్గొన్నారు.

## ఇండియన్ నేవీలో ఉద్యోగం సాధించిన యువకుడు

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలోని హౌజింగ్ బోర్డు కాలనీకి చెందిన వేమూరి రిషికుమార్(18) ఇండియాన్ నేవీ ఉద్యోగానికి ఎంపికయ్యారు. వేమూరి కొండల్ రావు సింధుల కుమారుడు రిషికుమార్ డిఫెన్స్‌లో ఇంటర్ పూర్తి చేసిన అనంతరం నల్లగొండకు చెందిన రామయ్య డిఫెన్స్ అకాడమీలో ఉద్యోగం కోసం కోచింగ్లో చేరాడు. గత జూలై మొదటి వారంలో ఆలిండియా నెవీ ఎస్ఎస్ఆర్ ఎంట్రన్స్ టెస్ట్ రాయగా అక్టోబర్ 21న ఫలితాలు రావడంతో రిషికుమార్ ఇండియన్ నెవి సీనియర్ సెకండరీ రిక్రూట్ అయ్యారు. దీంతో రామయ్య డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ రామయ్య, బంధువులు ఆదివారం స్థానిక వారి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ తమ డిఫెన్స్ అకాడమీ నుంచి ప్రతి సంవత్సరం అత్యధిక సంఖ్యలో ఇండియన్ నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌కు ఎంపికవుతున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం రిషికుమార్‌తో పాటు మరో ఇద్దరు అమ్మాయిలు నేవీకి ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపల్ నగేష్, తల్లిదండ్రులు వేమూరి కొండల్రావు, సింధు, దారపునేని శ్రీనివాస్, కృష్ణారావు, శ్రీదర్, నాగేశ్వరరావు, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## భారీగా తరలిన ఎస్సీవర్గీకరణ వ్యతిరేక కమిటీ శ్రేణులు



నవతెలంగాణ-చింతపల్లి

నల్గొండలో మాల ఉద్యోగుల బహిరంగ సభకు చింతపల్లి మండలంలోని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ శ్రేణులు ఆదివారం భారీగా తరలివెళ్లాయి. చింతపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బహిరంగ సభకు మండలం నుండి మాల మాహానాడు సభ్యులు వందలాదిగా తరలి వెళ్లారు. షెడ్యూలు కులాల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో చలో నల్లగొండ మాల ఉద్యోగుల స్వాబిమానా సభకు చింతపల్లి మండలం నుంచి మండల కన్వీనర్ గాదరి జంగయ్య ఆధ్వర్యంలో వాహనాలను తరలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ నల్లవెల్లి సంజీవ, గోరేటి సాలయ్య, నిమ్మ వీరయ్య , నిమ్మ వెంకట్, రాములు, నిమ్మ చంద్రయ్య, నల్లవెల్లి సైదులు, నాగటి వెంకటేష్, నల్లవెల్లి ప్రభాకర్, నల్లవెల్లి రామకృష్ణ, కూన వెంకటయ్య, కోన పరమేశ్, గంటల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీపీఐ(ఎం) చౌటుప్పల్ మున్సిపల్ రెండో మహాసభ

- సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహ

నవతెలంగాణ-చౌటుప్పల్

నేడు చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని తంగడపల్లి రోడ్డులోని పీబీ గార్డెన్స్ లో చౌటుప్పల్ మున్సిపాలిటీ సీపీఐ(ఎం) రెండో మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా పిలుపునిచ్చారు.ఆదివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. ఒకటవ మహాసభ నుండి ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాలపై వివరించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో పెంచిన ఇంటి పన్నులు తగ్గించాలని, సీసీ రోడ్లు, విద్యుత్ సమస్య పరిష్కరించాలని, అండర్‌గ్రౌండ్ డ్రయినేజీ నిర్మించాలని కార్యక్రమాలు చేపట్టామన్నారు. అదే విధంగా పట్టణకేంద్రంలో మినీ ఇండోర్ స్టేడియం పనులను పూర్తిచేయాలని, గాంధీపార్కును అభివృద్ధి చేయాలని, చౌటుప్పల్, తంగడపల్లిలోని చెరువుల్లోకి కృష్ణా జలాలు నింపి తాగునీరు అందించాలని ధర్నాలు చేపట్టినట్టు తెలిపారు. మున్సిపాలిటీలో అర్హులైన పేదలకు ఇండ్లస్థలాలు, రేషన్‌కార్డులు మంజూరుచేయాలని, స్థానికంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు అందజేసినట్టు తెలిపారు.లింగారెడ్డిగూడెం, లింగోజిగూడెం, తంగడపల్లి, లక్కారం, చౌటుప్పల్ కేంద్రంలో వైకుంఠధామాలు ఏర్పాటు చేయాలని, వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించాలని, నాగులకుంట సుందరీకరణ పనులు చేపట్టాలని అనేక ఉద్యమాలు నిర్వహించినట్టు తెలిపారు. అక్టోబర్ 1 నుండి 30 వరకు నిర్వహించిన సీపీఐ(ఎం) పోరుబాట ద్వారా వచ్చిన అన్ని వార్డుల్లోని సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించినట్టు తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మెన్,కమిషనర్‌కు వినతిపత్రాలు అందజేశామన్నారు.రెండవ మహాసభలో సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాలు రూపొందించుకోనున్నట్టు తెలిపారు.

## అకాల వర్షం.. తడిసిన ధాన్యం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో శనివారం రాత్రి అకాల వర్షంతో ఐకేపీ, పీఏసీఎస్, మెప్మా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దైంది. కొనుగోలు కేంద్రాలు అరకొర వసతుల మధ్య రోజుల తరబడి ధాన్యం కొనుగోలు చేయకపోవడతో రైతులు ధాన్యాన్ని కాపాడుకోలేక ఇబ్బంది పడుతున్నారు.

### వినియోగదారుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తాం

నవతెలంగాణ-నకిరేకల్

వినియోగదారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు విద్యుత్ అధికారులు అందుబాటులో ఉంటారని నకిరేకల్ ఏడీఈ నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు ఆదివారం నకిరేకల్ ఏడీఈ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం వినియోగదారుల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఏఈ పి.సాయిగణేష్, శాలిగౌరారం ఏఈ శ్రీధర్, కట్టంగూరు ఏఈ హుస్సేన్, కేతెపల్లి ఏఈ శ్రీకాంత్, ఏఏఓ క్రాంతికుమారి, జేఏవో నర్సింహ, రవి, చక్రవర్తి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

### అనుభూతులు పంచుకున్నారు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08 సంవత్సరంలో పదో తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులు. ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా సరస్వతి, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు పూలమాలలేసి జ్యోతిని వెలిగించారు. తమకు విద్యాబోధన చేసిన మామిండ్ల సత్తిరెడ్డి, మోదుగ వీరారెడ్డి, ధర్మారెడ్డి, శ్రీనివాస్ తదితర గురువులను పూలమాలలేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పూర్వ విద్యార్థులు స్వామి, వరలక్ష్మికి స్నేహితులు రూ.10వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.పూర్వ ఉపాధ్యాయులు వీరారెడ్డి రూ.3వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.ఇరువురికి. మరో ఉపాధ్యాయులు సత్తిరెడ్డి వరలక్ష్మికి రూ.10వేల ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో దామెరనవీన్, కొత్త దుర్గయ్య పాల్గొన్నారు.

### నేడు కోదాడలో మంత్రి ఉత్తమ్ సమీక్షా సమావేశం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

కోదాడ నియోజకవర్గ కేంద్రంలోని కాశీనాధ్ ఫంక్షన్‌హాల్‌లో రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన వివిధ శాఖలపై సోమవారం ప్రత్యేక సమీక్షాసమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతి ఈ సమీక్షా సమావేశంలో పాల్గొంటారని నిర్వాహకులు పేర్కొన్నారు.నీటిపారుదల, లిఫ్టులు, ధాన్యం కొనుగోలు వ్యవసాయ శాఖాకు సంబంధించిన అంశాలు, రోడ్లుభవనాలు, పంచాయతీరాజ్, డి యం ఎఫ్ టిలతో పాటు వైద్య ఆరోగ్యశాఖాలపై సమీక్షిస్తారు.2 గంటల నుండి 3 గంటల వరకు నీటిపారుదల శాఖా, లిఫ్టులపై,3 గంటల నుండి 4 గంటల వరకు ధాన్యంకొనుగోలు ,వ్యవసాయ శాఖా పై,4 గంటల నుండి 5 గంటల వరకు రోడ్లుభవనాలు,5 గంటల నుండి 6 గంటల వరకు పంచాయతీ రాజ్7 గంటల నుండి 7.30 గంటల వరకు డి.యం.ఎఫ్.టి7.30 గంటల నుండి 8 గంటల వరకు వైద్య ఆరోగ్యశాఖలపై సమీక్షలు నిర్వహించనున్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొననున్నారు.

### స్నేహితుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-చండూరు

మండలంలోని పుల్లెంల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతి 1998-1999 బ్యాచ్‌కు చెందిన మిత్రుడు వట్టికోటి సైదులు అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ సందర్భంగా సైదులు కుటుంబానికి స్నేహితులు అతని కుటుంబానికి అండగా నిలిచారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి ఆదివారం రూ.60,000 ఆర్థికసాయం చేశారు.స్నేహితులు,స్నేహితురాళ్లు సైదులు కుటుంబానికి భవిష్యత్‌లో అండగా అండగా ఉంటామని భరోసానిచ్చారు.

### బహుజన మహాసభ జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో ఆదివారం జరిగిన సమావేశంలో బహుజన మహాసభ నల్లగొండ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్‌గా నకిరేకల్ పట్టణానికి చెందిన చెట్టుపల్లి కాన్షీరామ్, జిల్లా గౌరవ అధ్యక్షులుగా అక్కేనపల్లి వీరస్వామి, కో కన్వీనర్‌గా నల్లగొండ శ్రీను, జి.రవి, సభ్యులుగా ఇ.లింగయ్య, బి.లింగయ్య, యాతాకుల శేఖర్ గిరి ప్రసాద్, నల్లగొండ లింగయ్య ఎన్నికయ్యారు.

## రక్తం, రక్తదానం విలువ స్వయంగా తెలుసుకున్నా..

- సాయం, సేవలతోనే జీవితానికి సార్థకత
- జీవితకాలంలో 400 సార్లు రక్తదానం చేస్తా
- 102 సార్లు రక్తదానం చేసిన నమిల మేక వెంకటేశ్వరరెడ్డి

నవతెలంగాణ-రాజపేట



ప్రమాదం జరిగిన సమయంలో రక్తం అవసరమైన సమయంలో రక్తం రక్తదానం విలువ తెలుసుకున్నాను... అప్పటినుండి రక్తదానం చేస్తూ తెలిసిన వారితో రక్తదానం చేయిస్తున్నా..ఇప్పటికీ 102 సార్లు రక్తదానం చేశా. 400 సార్లు రక్తదానం చేస్తా. సేవ సాయంతోనే జీవితానికి సార్థకత ఉంటుందని రాజపేట మండలం నమిల గ్రామానికి చెందిన రైతు మేక వెంకటేశ్వరరెడ్డి ఆదివారం తెలిపారు.19 సంవత్సరాల నుండి ఇప్పటివరకు 102 సార్లు రక్తదానం ప్లేట్లెట్స్ అందజేసిన మేక వెంకటేశ్వర్‌రెడ్డి, తోటి స్నేహితులు, బంధువులు, ఆప్తులు, తెలిసిన వందలాదిమందితో రక్తదానం ప్లేట్లెట్స్ అందించారు. మేక వెంకటేశ్వరరెడ్డి లాంటి గొప్ప వ్యక్తి నమిల గ్రామంలో రాజపేట మండలంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉండడం గర్వకారణమని జర్నలిస్టులు, పలు గ్రామాల పెద్దలు, ప్రజలు అధికారులు, ఉద్యోగులు, అన్ని పార్టీల నాయకులు ప్రశంసించారు.వ్యవసాయ సేద్యం చేస్తున్న రైతు వెంకటేశ్వర్‌రెడ్డి తెలిసినవారికి, ఫోన్ చేసినవారికి, ఆస్పత్రులలో రక్తం అవసరమైన వారికి వెంటనే వెళ్లి రక్తదానం చేస్తూ అవసరమైన గ్రూపు రక్తాన్ని కూడా తోటి వారితో వెంకటేశ్వర్‌రెడ్డి రక్తదానం చేయించారు. ఉస్మానియా హాస్పిటల్ లో, తర్వాత గాంధీ నిమ్స్, కిమ్స్, సన్షైన్, యశోద సికింద్రాబాద్, యశోద మలక్‌పేట, కామినేని ఎల్బీనగర్,, కామినేని బొగ్గులకుంట, గ్లోబల్ హాస్పిటల్ లకిడికాపూల్, అవేర్ గ్లోబల్ హాస్పిటల్, జీవధార, బాలాజీ, బసవతారకం, చిరంజీవి బ్లడ్ బ్యాంక్ కేర్ హాస్పిటల్ జనగాం రెడ్డి క్రాస్, భువనగిరి జిల్లా ఆస్పత్రి, కీర్తిలాల్ జువెలర్స్‌లో సోమాజిగూడలో బ్లడ్ డొనేషన్ క్యాంపులో ఒకసారి, రాందేవరావ్ మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్, ఆర్వీఎం హాస్పిటల్, కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్‌లో ఉన్న పలుమార్లు చిన్నా ఆసుపత్రుల్లో, పోలీసుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని పలుమార్లు, కరోనా పాండమిక్ సిచువేషన్‌లో ఫస్ట్ ,సెకండ్ విడతలో తన స్నేహితులతో కలిసి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఫంక్షన్ హాల్‌లో పలుమార్లు. ఎక్కువ మొత్తంలో సెయింట్‌థెరిస్సా ఆస్పత్రి ఎర్రగడ్డ ఆసుపత్రిలో, రెడ్ క్రాస్ యొక్క బ్లడ్ డొనేషన్ క్యాంపులో ఎక్కువ మొత్తంలో రక్త దానంచేశారు.ఇందులో తన స్వార్థం కూడా ఉందని, ఇప్పటివరకు సంపత్ అనే వ్యక్తి 294 నాలుగుసార్లు రక్తం దానం చేసి ప్రపంచ రికార్డు గిన్నిస్ బుక్ లో సొంతం చేసుకున్నాడని వివరిస్తూ ,ఇప్పుడు తన వయస్సు 45 సంవత్సరాలు. ఇప్పటివరకు 102 సార్లు రక్తదానం చేసినట్లు తన వయస్సు వయసు 45 సంవత్సరాలు కాగా, సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం 65 సంవత్సరాల వయస్సు వచ్చేంతవరకు రక్తదానం చేయవచ్చని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ పిచ్చిరెడ్డి ద్వారా కూడా తెలుసుకున్నట్లు చెప్పారు.భగవంతుడు ఆయుష్ ప్రమాణం కల్పిస్తే 65 సంవత్సరాల లోపు మొత్తంగా 400 సార్లు రక్తదానం చేయాలని తన ఆకాంక్షగా మేక వెంకటేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు.

## నిరాదరణకు గురైన పిల్లలకు సాయం



నవతెలంగాణ-చండూరు

స్థానిక మున్సిపాలిటీకి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ ఆధ్వర్యంలో నిరాదరణకు గురైన నాంపల్లి మండలంలోని కేతపల్లి గ్రామానికి చెందిన పల్లేటి మహేష్,యాదమ్మ దంపతులు అనారోగ్య కారణాల వల్ల మరణించారు. వారికి ముగ్గురు పిల్లల చదువుల, జీవన దీనపరిస్థితిని ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ స్ఫూర్తి ఫౌండేషన్ (హైదరాబాద్) స్థాపకులు శ్రీవ్యాల్‌కి వివరించారు.ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న పూజ, పదవ తరగతి చదువుతున్న పవన్, ఏడవ తరగతి చదువుతున్న జయంత్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా చదువులు కొనసాగించడానికి, వారికి నిత్యావసర సరుకుల కోసం ప్రతినెలా రూ.10,000 చొప్పున 7 నెలల వరకు రూ.70,000 సహాయం అందిస్తామని స్ఫూర్తి ఫౌండేషన్ స్థాపకులు శ్రీవ్యాల్ హామీ ఇచ్చారు. ఈ నెల సహాయం రూ.10,000 పిల్లల బంధువులు దామెర దేవేందర్,సందె తిరుమలయ్య పిల్లలకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త గురిజ మహేష్ తల్లిదండ్రులు లేని నిరాదరణకు గురైన పిల్లలు, నిరాదరణకు గురైన వృద్ధులు, వికలాంగులు ఎవరైనా ఉంటే తమ ఫోన్ నెంబర్ 9182498463 కు సమాచారం అందివ్వాలని, వీలైన సహాయం అందజేస్తామని తెలిపారు.

### అయ్యప్ప స్వాములకు బీమా ప్రకటన పట్ల హర్షం

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

శబరిమల మండల విలక్కు పూజల నిమిత్తం అయ్యప్ప స్వామి దర్శనానికి శబరిమల వచ్చే అయ్యప్ప స్వాములకు ఉచిత ప్రమాద బీమా రూ.5లక్షలు సౌకర్యం కల్పిస్తూ కేరళ ప్రభుత్వం ఉత్తర జారీ చేసినట్లు దేవాదాయ శాఖ మంత్రి వీఎన్.వాసవన్ ప్రకటించడం పట్ల అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార కేంద్ర సమితి హర్షం ప్రకటించి మంత్రికి అభినందనలు తెలిపారు.శబరిమలకు వచ్చే అయ్యప్ప భక్తులకు మెరుగైన మౌలిక వసతులు, ఆరోగ్య భద్రతపై రక్షణ కల్పించాలని కోరుతూ కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పీనరై విజయన్‌కు అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి సెంట్రల్ కమిటీ గతంలో సమర్పించిన వినతిపత్రంలో కోరారు. భక్తులకు ఇరుముడి ఇప్పుకోవడం కోసం ప్రత్యేకమైన 5000 వేల మంది స్వాములు కూర్చునే సామార్థ్యం గల షెడ్డు ఏర్పాటు చేయాలని ట్రావెన్కోర్ దేవస్థానం బోర్డ్ వెంటనే చర్యలు చేపట్టాలని అఖిలభారత అయ్యప్ప దీక్ష పిచాల సమితి కేంద్ర కమిటీ అధ్యక్షులు రాజుదేశ్ పాండే, సెంట్రల్ ప్రచార కమిటీ ప్రేమ్ గాంధీ, రాష్ట్ర ప్రచార కమిటీ పెందోట సోము, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బజ్జూరు యాదయ్య, పులా గురుస్వామి, కృష్ణమూర్తి కేరళ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పట్టణానికి చెందిన వడ్తే అజయ్ స్వర్ణలతల కుమార్తె కృషిక మొదటి పుట్టినరోజు ఆదివారం కొండమల్లేపల్లి పట్టణంలో కేఆర్‌కే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా ఈ వేడుకలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎం ఏ రాజ్ ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊటుకూరి వేమన్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, పాండు నాయక్ పాల్గొన్నారు.

### దేవాలయ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ హెలికానిలోని డౌన్ పార్కు ముత్యాలమ్మ కాళికాదేవి దేవాలయ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు మాజీ సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఆలయ కమిటీ అధ్యక్షులుగా మంజుల జనార్ధన్, ప్రధాన కార్యదర్శిగా మంద రఘువీర్ బిన్నీ, కోశాధికారిగా సభావత్ చంద్రమౌళి నాయక్, ఉపాధ్యక్షులుగా అల్లూరి శ్రీనివాస్, మేకల సాగర్ రెడ్డి, మునావత్ శివ నాయక్, కేశవ్ మౌని, వెంకటేశ్వర్లు గౌడ్, జాయింట్ సెక్రటరీలుగా భూష రాజుల కృష్ణయ్య, మేకల వెంకటయ్య కమిటీ సభ్యులుగా మల్లేపల్లి సైదిరెడ్డి, గోలి పరమేష్, పిన్నింటి అప్పారావు, తంగరాజు, రమణ, దుర్గయ్య, దేశ నాయక్, యోహాను, శ్రీనివాస చారి, జహంగీర్, వెంకోజి, నాగార్జున, నిరంజన్ గౌడ్, హరిచంద్ర నాయక్, హనుమాన్ నాయక్, బాబు, సత్యనారాయణ, బాలు నాయక్, స్టీరింగ్ కమిటీ సభ్యులుగా శ్రీనివాసు, రాంబాబు, రామకృష్ణారెడ్డి, రాంబాబు, శంకర్, విష్ణుమూర్తి, రమేష్ జి, నాగార్జున, రాము యాదవ్, ఉదయ్ కుమార్ గౌడ్, సాంబశివ, నరేందర్‌లను ఎన్నుకున్నారు.

## డబుల్ బెడ్రూంలకు విద్యుత్ సరఫరా చేయాలి



నవతెలంగాణ-దేవరకొండ టౌన్

మండల పరిధిలోని కొండభీమనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ లబ్ధిదారులు, కాలనీవాసులు ఆదివారం డిఈ కార్యాలయంలో డిఈ విద్యాసాగర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ కొండభీమనపల్లి 70 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు 1వ వార్డు కాలనీలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక తరచూ విద్యుత్ సమస్య ఏర్పడుతుందని తమ కాలనీలో 25 కే.వి ట్రాన్స్‌ఫార్మర్ ఉన్నందున ఇండ్లకు సరిపడా విద్యుత్తు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ కాలనీకి 100 కే వి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు . ఈ సందర్భంగా డీఈ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత ఏఈకి 15 రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేసే విధంగా చూడాలని సంబంధిత విద్యుత్ ఏఈకి సూచించారు.

### మాల, మాల ఉద్యోగుల ఆత్మగౌరవ సభ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వ్యతిరేకిస్తూ ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మహాసభను నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా దిగంబర్ కాంప్లె మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 30శాతానికి పెంచాలని ఎస్సీ కులగల చేయాలని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ పెంచాలని రాష్ట్రాలకు ఎస్సీ వర్గాలు చేసే అధికారం లేదని సుప్రీంకోర్టు జడ్జిమెంట్ లోనే ఉందని క్రిమిలేయర్ ని సమస్యను తీసుకొచ్చి భవిష్యత్‌లో రిజర్వేషన్లు ఎత్తేయాలని కుట్రలో భాగంగానే ఈ క్రిమిలేయర్ విషయం రాష్ట్రంలో మాల మాదిగల సమానంగా ఉన్నారని మున్సిపాలిటీలో సఫాయి కార్మికునిగా జాబు వస్తే రెండు తరాల వరకు రిజర్వేషన్ ఉండదని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షాన్ రేజర్ల రాజేష్, కవి వర్త గాయకులు, మాల రవీందర్, హుస్సేన్, రామ్మూర్తి, గోలి సైదులు, కంచి మధు, అద్దంకి రామకోటి, రేకల సైదులు, కట్ట వినయ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.